
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
APTEL/2011/39851
# సామాజిక తెలంగాణ
జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 285 | గురువారం 11-06-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

# కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్

- 20 మంది సైనికులు మృతి?
- టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం.. నీలమ్ వ్యాలీలో విషాదం
- రెండు రోజుల్లో రెండో ప్రమాదం.
- బలూచిస్థాన్ ఘటన మరువక ముందే.. మరో హెలికాప్టర్ కూలిపోవడంపై ఆందోళన
- ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన సైన్యం..
- మృతుల కుటుంబాలకు ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సంతాపం
- అశాంతిలో పాక్ ఆక్రమిత కాశ్మీర్.. ఓవైపు సరిహద్దు దాడులు, మరోవైపు ఘర్షణలు

2

పాకిస్తాన్ బలూచిస్తాన్‌లో జరిగిన భద్రతా దళాలపై ఉగ్రదాడుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సైనికులను తరలిస్తున్న హెలికాప్టర్ కూలిపోవడంతో పాటు జరిగిన దాడుల్లో సుమారు 20 మంది సైనికులు మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది, ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు..





## జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

- అక్కడకు రావద్దనడానికి 'తెలంగాణ' ఎవరి జాగీరు కాదు!
- ఉత్తర, దక్షిణాది విభేదాలు దేశానికే ప్రమాదకరం: పవన్ కల్యాణ్ హెచ్చరిక
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు!
- పదేళ్ల 'బీఆర్ఎస్' పాలనలో ఎప్పుడూ ఇలాంటి వ్యాఖ్యలు వినలేదు
- నా ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను
- అర్థం, హేతుబద్ధత ఉన్న నాయకత్వాన్నే యువత కోరుకుంటోంది
- దేశంలో ఎక్కడైనా తిరిగే హక్కు నాకుంది.. అందుకే ఆ పదం వాడా!

న్యూఢిల్లీ

జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం జనసేనకు ఉందని ప్రస్తావించారు. వాళ్లు ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని..

-మిగతా 2 లో

## టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా
# ఫ్యూచర్ సిటీ

ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు



### ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం


- అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- కడుపులో విషం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు
- నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది
- కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రా ఏర్పాటు
- బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్

2 లో

తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫ్యూచర్ సిటీకి ప్రతిబింబంగా నిలవనున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.

## అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడి

- నిద్రలోనే 11 మంది చిన్నారుల మృతి



2 లో




## పశ్చిమాసియాలో కల్లోలం

- హర్మూజ్ వద్ద ఇరాన్ లక్ష్యాలపై అమెరికా విరుచుకుపాటు
- గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై టెహ్రాన్ క్షిపణుల వర్షం
- కాల్పుల విరమణ తర్వాత మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు
- అపాచీ హెలికాప్టర్ కూల్చివేతకు ప్రతీకార చర్యలు
- ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలపై అమెరికా దాడులు
- జోర్డాన్, కువైట్, బహ్రేన్‌ల్లో అమెరికా స్థావరాలే లక్ష్యం
- హర్మూజ్ పరిసరాల్లో నాలుగు గంటలపాటు వైమానిక దాడులు
- మరోసారి దాడి చేస్తే తీవ్ర పరిణామాలే: ఐఆర్‌జీసీ హెచ్చరిక
- సంయమనం పాటించాలని ఇరు దేశాలకు రష్యా, చైనా విజ్ఞప్తి

టెహ్రాన్/వాషింగ్టన్ సామాజిక తెలంగాణ న్యూస్/జూన్ 09

దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా అట్టుడికిపోతోంది. కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, ఆరోపణలు-ప్రత్యారోపణలు చేసుకుంటూ అమెరికా, ఇరాన్ పరస్పర దాడులకు దిగుతున్నాయి. హర్మూజ్ జలసంధి పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై అమెరికా జరిపిన దాడులకు ప్రతిగా జోర్డాన్, కువైట్, బహ్రేన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు బుధవారం క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించారు. ఏప్రిల్‌లో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి. హర్మూజ్ సమీపంలో అమెరికా అపాచీ హెలికాప్టర్‌ను ఇరాన్ మంగళవారం కూల్చివేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులు జరపాలని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సేనలను ఆదేశించారు.

-మిగతా 2లో



## తెలంగాణలో వానలే వానలు

- దూసుకొస్తున్న ఈదురుగాలులు
- ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు..
- రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు
- వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలు

హైదరాబాద్

గత నాలుగు రోజుల నుంచి వానలు పడుతున్నాయి. ఇక రెండు రోజుల క్రితం అయితే భారీగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు పడున్నాయి. మరి, వాతావరణ శాఖ అధికారులు ఎలాంటి హెచ్చరికలు జారీ చేశారో ఇక్కడ చూద్దాం.. గత నాలుగు రోజుల నుంచి వానలు పడుతున్నాయి. ఇక రెండు రోజుల క్రితం అయితే భారీగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో

-మిగతా 2 లో



## ఎన్డీయే పాలనకు 12 ఏళ్లు పూర్తి

- కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా ఉంచడమే అసలైన విజయం
- 2014 తర్వాత స్థిరత్వం, అభివృద్ధి సాధించామని వ్యాఖ్య
- ఎన్డీయే ప్రత్యేక సమావేశంలో మోదీ కీలక ప్రసంగం

కాంగ్రెస్ పాలనలో దేశం నిరాశలోకి వెళ్లిందన్న ప్రధాని

హైదరాబాద్ :-సామాజిక తెలంగాణ న్యూస్/జూన్ 09

కాంగ్రెస్ పాలనలో దేశం నిరాశలోకి కూరుకుపోయిందని ప్రధాని మోదీ విమర్శించారు. 12 ఏళ్లు కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా ఉంచగలగడమే ఎన్‌డీయే అసలైన విజయమని ప్రధాని అన్నారు. ఎన్‌డీయే అధికారం చేపట్టి 12 ఏళ్లు పూర్తవడంతోపాటు మోదీ ప్రధానిగా అత్యధిక రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్‌డీయే పక్షాలతో న్యూఢిల్లీలోని

-మిగతా 2 లో

# అభివృద్ధిపై బీఆర్ఎస్ విషం

-ఓటమి భయంతోనే 'ఫ్యూచర్ సిటీ' కుట్రలు


- తెలంగాణ బాగుపడటం బీఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేదు
- ప్రపంచ దేశాలతో పోటీపడేలా మన ప్రణాళికలు
- ఫ్యూచర్ సిటీ అథారిటీ భవన ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ :-సామాజిక తెలంగాణ న్యూస్/జూన్ 09

"ఓటమి చెంది, నిరాశ నిస్పృహలను గురి, ఏదో కోల్పోయామనే భావంతో ఉన్న నాటి టిఆర్ఎస్ నాయకత్వం నేడు రాష్ట్ర అభివృద్ధిపై విషం చిమ్ముతోంది" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు లిఫ్ట్‌స్టైల్ లో ధ్వజమెత్తారు. కోరి కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, సమర్థ్యం" అని తెలంగాణ ప్రజానీకి ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంతో పోటీ పడటం ఇష్టం

-మిగతా 2 లో



## తెలంగాణ కేసు ఎఫెక్ట్..

- మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు
- హైదరాబాద్ కోర్టు కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆరోపణలు
- దీనిని ప్రజాస్వామ్య హత్యగా అభివర్ణించిన కాంగ్రెస్ పార్టీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి సామాజిక తెలంగాణ న్యూస్/జూన్ 09

నామినేషన్ రద్దుతో ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక లైంగిక వేధింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని మీనాక్షి నాటరాజన్ ప్రైవేట్ కంప్లైంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఆమె దాఖలు చేసిన నామినేషన్ మంగళవారం తిరస్కరణకు గురైంది. హైదరాబాద్‌లోని ఒక కోర్టులో తనపై నమోదైన ప్రైవేట్ ఫిర్యాదు వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించలేదని అభ్యంతరాల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ నిర్ణయం తీసుకున్నారు. 2025లో హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ మాజీ మహిళా కార్పొరేటర్ ఒకరు మీనాక్షి నటరాజన్‌పై ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. తను వేధించిన అతడిపై 2022, మే నెల 7న పంజాగుట్ట, 2023 జూన్ 28న బెంగళూరులోని కబ్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని ఫిర్యాదుదారు వెల్లడించారు.

-మిగతా 2 లో



## 2027 వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ

- జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ 2026 నాటికి పునరుద్ధరణ డిజైన్ సిద్ధం
- నవంబర్-డిసెంబర్లో పునరుద్ధరణ పనుల ప్రారంభం
- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:సామాజిక తెలంగాణ న్యూస్/జూన్ 09

మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యంత శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి 2027 వేసవి నాటికి పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జిపిఆర్) సర్వేలు మరియు పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మేడిగడ్డ లో మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2 లో

## పశ్చిమాసియాలో కల్లోలం

**దమొదటి తరువాయి**

దీంతో అమెరికా సేనలు హర్మ్యూజ్ పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిపాయి. అలాగే ఇరాన్ చర్చల విషయంలో ఆలస్యం చేసిందని, అందుకు భారీ మూల్యం చెల్లించుకుంటుందని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ చేశారు. అయితే యుద్ధ పరిస్థితుల్లో సంయమనం పాటించాలని రష్యా ఇరు దేశాలను కోరింది. అలాగే పశ్చిమ ఆసియాలోని సంఘర్షణపై తాము "తీవ్ర ఆందోళన" వ్యక్తం చేస్తున్నామని, ఉద్రిక్తతలను పెంచవద్దని చైనా ఇరు పక్షాలకు విజ్ఞప్తి చేసింది.

ఏం జరిగింది? అమెరికా ప్రతీకారం బలంగా, శక్తివంతంగా ఉంటుందని దాడులకు ముందు ట్రంప్ మీడియాకు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు, గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్లు, నిఘా రాడార్ ప్రదేశాలపై తాజాగా దాడులు చేశామని అమెరికా సైన్యం ప్రకటించింది. ఈ దాడులు నాలుగు గంటల పాటు కొనసాగాయి. దాదాపు 20 ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిగాయని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. హర్మ్యూజ్ పరిసరాలలోని మూడు వ్యూహాత్మక ప్రదేశాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి. రెండు నీటి రిజర్వాయర్లపై కూడా అమెరికా దాడి చేసిందని, దీంతో ఆ ప్రాంతంలో ఇరవై వేల మందికి నీటి సరఫరా నిలిచిపోయిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ తెలిపింది. ఈ రిజర్వాయర్ల నుంచి కౌహెస్టాక్ పట్టణానికి, దాని పరిసరాలలోని పది గ్రామాలకు తాగు నీరు సరఫరా అవుతోంది. అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి ప్రత్యామ్నాయ మార్గాలలో నీటి సరఫరా చేస్తున్నారు. కాగా ఖెష్మ్ దీవి పైన, హర్మ్యూజ్‌లోని ఓడరేవు నగరమైన సిరిక్ పైన అమెరికా దాడులు చేసిందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) తెలియజేసింది. అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా బహ్రేన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించామని చెప్పింది. ఎఫ్-35 ఫైటర్ జెట్ హ్యాంగర్లు సహా దూర శ్రేణి క్షిపణులతో జోర్డాన్‌లో అమెరికాకు చెందిన అల్-అజ్రఖ్ స్థావరంలోని నాలుగు ప్రదేశాలు, కమాండ్ కంట్రోల్ కేంద్రంపై రివల్యూషనరీ గార్డులు దాడులు చేశారు. అమెరికా మరోసారి దాడులకు దిగితే తమ స్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని హెచ్చరించారు.

## తెలంగాణలో వానలే వానలు

**దమొదటి తరువాయి**

రానున్న మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు పడున్నాయి. మరి, వాతావరణ శాఖ అధికారులు ఎలాంటి హెచ్చరికలు జారీ చేసింది

నైరుతి రుతుపవనాలు రాబోయే మూడు, నాలుగు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని భాగాలు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని మిగిలిన భాగాలు, నైరుతి బంగాళాఖాతం, పశ్చిమ-మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోని మరికొన్ని భాగాలు, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, ఒడిశాల్లోని కొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

నిన్న ఉత్తర కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, దాని పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం, మధ్య బంగాళాఖాతం నుండి తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతర్గత కర్ణాటక మీదుగా తీరప్రాంత కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 3.1, 5.8 కిలోమీటర్ల మధ్య విస్తరించి ఉన్న ద్రోణితో విలీనమైంది. తూర్పు ఉత్తరప్రదేశ్ పై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా విదర్భ వరకు ఒక ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడి ఉంది. రాగల 3 రోజుల పాటు వాతావరణంలో భారీ మార్పులు రానున్నాయి. ఈరోజు,రేపు , ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రానున్న మూడు రోజులలో పెద్దగా మార్పు లేదు.

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఈరోజు, రేపు ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు మరియు 40 నుండి 50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.


## ఎన్డీయే పాలనకు 12 ఏళ్లు పూర్తి

**దమొదటి తరువాయి**

భారత్ మండపంలో బుధవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రధాని మోదీతోపాటు బీజేపీ అగ్రనేతలు, ఎన్డీయే కూటమి నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే పాలన గురించి వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. "ఇన్నేళ్ల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలున్నాయి. భారత మాతకు అత్యధిక కాలం సేవ చేసే అవకాశం కలగడం దేవుడిచ్చిన వరం. నాక ప్రజలే దేవుళ్లకు ప్రతిరూపాలు. ఈ ప్రేమకు కృతజ్ఞతలు. 2014కు ముందు కొన్ని దశాబ్దాలపాటు దేశంలో అస్థిరత, అశాంతి ఉండేది. కానీ, ఇప్పుడు దేశ ప్రజలు ఒక స్థిరమైన ప్రభుత్వాన్ని, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని చూస్తున్నారు. దేశ ప్రజలకు నమస్కరిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. 12 ఏళ్లు కాంగ్రెస్ పాలనకు దేశాన్ని దూరంగా ఉంచడమే ఎన్డీయే సాధించిన గొప్ప విజయం. కాంగ్రెస్ తన పాలనలో దేశాన్ని నిరాశ, బలహీన స్థితిలోకి నెట్టింది. దేశం నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని, వేగంగా అభివృద్ధి చెందడం కాదని ప్రజలు నమ్మేవారు. దేశం నెమ్మదిగా అభివృద్ధి చెందడాన్ని కాంగ్రెస్ నేతలు హిందూ అభివృద్ధి రేటుగా చెప్పేవారు. పని కాంగ్రెస్‌దే.. బాధ్యత కాంగ్రెస్‌దే.. వైఫల్యం కూడా కాంగ్రెస్‌దే.. కానీ, దీనికి కారణం మాత్రం హిందూ జనాభా అని చెప్పారు" అంటూ మోదీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశం తన పూర్తి శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా పని చేస్తోందన్నారు.

## అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడి

### నిద్రలోనే 11 మంది చిన్నారుల మృతి



**న్యూఢిల్లీ,**

అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ సైనిక దళాలు జరిపిన దాడుల్లో 11 మంది చిన్నారులు సహా 13 మంది నిద్రలోనే మరణించారని, మరో 14 మంది గాయపడ్డారని కాబుల్‌లోని తాలిబన్ ప్రభుత్వం బుధవారం ఆరోపించింది. ఈ దాడులపై పాకిస్థాన్ నుంచి ఎటువంటి ధృవీకరణ రాలేదు. పాక్ చర్యను దురాక్రమణగా ముజాహిద్ అబివర్ణించింది.

## తెలంగాణ కేసు ఎఫెక్ట్..

**దమొదటి తరువాయి**

తను వేధించిన నాయకుడిని అరెస్టు చేయాలంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలు నిరసనకు దిగారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొన్న నాయకుడి జిల్లా కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అయితే అతడిపై చర్యలు తీసుకోవాలని పార్టీకి అనేకమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు నాడు ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్తే అతడిని సస్పెండ్ చేశామని చెప్పారని, కానీ సస్పెన్షన్‌కు సంబంధించిన ధృవపత్రం ఇవ్వలేదని తెలిపారు. ఆ తర్వాత కూడా ఆయన పార్టీలో క్రియాశీలకంగా కనిపించనట్లు బాధితురాలు ఆరోపించారు. ఈ కేసులో మీనాక్షిని నాలుగో ప్రతివాదిగా చేర్చడంతో కోర్టు ఆమెకు నోటీసులు జారీ చేసింది. మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ నామినేషన్ పరిశీలన సందర్భంగా బీజేపీ ఈ అంశాన్ని లేవనెత్తింది. మీనాక్షి నటరాజన్ అఫిడవిట్‌లో కీలక సమాచారాన్ని దాచిపెట్టారని అభ్యంతరం వ్యక్తం చేసింది. బీజేపీ వాదనతో ఏకీభవించిన రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను రద్దు చేశారు. దీంతో బీజేపీ అభ్యర్థులు తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్, మహేశ్ కేవతులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది "ప్రజాస్వామ్య హత్య" అని కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్ వంటి అగ్రనేతలు మండిపడ్డారు. కాగా, బుధవారం మీనాక్షి నటరాజన్ ఎన్నికల సంఘాన్ని కలిసి తన వివరణ ఇచ్చారు. సదరు నోటీసు కేవలం ప్రాథమిక విచారణా అవసరం లేదని ఆమె వాదించారు. ఈ వ్యవహారం ఇరు పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తలను మరింత పెంచింది.

# కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్

**-20 మంది సైనికులు మృతి?**
**-టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం..**
**నీలమ్ వ్యాలీలో విషాదం**
**- రెండు రోజుల్లో రెండో ప్రమాదం.**
**- బలూచిస్థాన్ ఘటన మరువక ముందే..**
**మరో హెలికాప్టర్ కూలిపోవడంపై ఆందోళన**
**- ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన సైన్యం..**
**-మృతుల కుటుంబాలకు ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సంతాపం**
**-అశాంతిలో పాక్ ఆక్రమిత కాశ్మీర్..**
**ఓవైపు సరిహద్దు దాడులు, మరోవైపు ఘర్షణలు**



**న్యూఢిల్లీ**

పాకిస్తాన్ ఆర్మీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. సైనికులతో ప్రయాణిస్తున్న ఎం17 అనే పాక్ ఆర్మీకి చెందిన హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ఘటనలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న సైనికులు, సిబ్బంది సహా మొత్తం మంది మరణించారని పాక్ ఆర్మీ ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఎవరూ బతికిలేరని తెలిపింది. ఈ ఘటన బుధవారం ఉదయం పాక్ ఆక్రమిత కాశ్మీర్ పరిధిలోని ముజఫ్ఫరాబాద్ సమీపంలోని, నీలమ్ వ్యాలీలో జరిగింది. హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న సమయంలో సాంకేతిక సమస్య కారణంగా కూలిపోయిందని అధికారులు ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చారు.ఈ ఘటన జరిగిన వెంటనే సహాయక బృందాలు ప్రమాద స్థలికి చేరుకున్నాయి. కానీ, అప్పటికే అక్కడ అందరూ మరణించారు. అనంతరం మంటలను సిబ్బంది ఆర్పేశారు. మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని పాకిస్తాన్‌కు చెందిన ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) తెలిపింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్‌లో 20 మంది సైనికులు, సిబ్బంది ఉన్నారని తెలుస్తోంది. అయితే, దీనిపై పాక్ నుంచి అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. రెండు రోజుల క్రితం పాకిస్తాన్‌కు చెందిన మరో హెలికాప్టర్ కూలిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌కు చెందిన ఆర్మీ హెలికాప్టర్ బలూచిస్తాన్‌లో కూలింది. తాజాగా హెలికాప్టర్ కూలిన ఘటనపై పాక్ సైన్యం విచారణ జరుపుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అండ్ చీఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. మరోవైపు పాకిస్తాన్.. ఆఫ్గనిస్తాన్‌పై దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. పాక్ జరిపిన వైమానిక దాడుల్లో పది మందికిపైగా మరణించారు. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పాక్ ఆర్మీకి, నిరసనకారులకు మధ్య పరస్పర దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో 30 మంది మరణించగా, 200 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ఇంకా ఘర్షణలు, ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ

**-ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు**
**-ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం**
**-అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని**
**-కడుపులో విషం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు**
**-నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది**
**-కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రా ఏర్పాటు**
**-బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్**
**-ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను**
**ప్రారంభించిన సిఎం రేవంత్**



హైదరాబాద్,

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు. ఆనాటి నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక్ ఎకానమీ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని

విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీని అడ్డుకోవాలని చాలా మంది కుట్రలు చేశారు. నగరాన్ని విస్తరించకపోతే 10లక్షల మంది ఐటీ నిపుణులు రాణించేవారా అని అన్నారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు. ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని హెచ్చరించారు.

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమిద

**దమొదటి తరువాయి**

విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు.వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుందన్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## అభివృద్ధిపె బీఆర్ఎస్ విషం

**దమొదటి తరువాయి**

లేని కొందరు కుట్రదారులు రాష్ట్రాన్ని దెబ్బతీస్తున్నారని, వారి కుట్రలను ప్రజలంతా గమనించాలని ఆయన పిలుపునిచ్చారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న డిప్యూటీ సీఎం, అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణ ప్రపంచ పటంలో అగ్రగామిగా అభివృద్ధి ఏదో దేశంలోని నాలుగు రాష్ట్రాలతో పోటీ పడటానికీ కాదు, జపాన్, కొరియా లాంటి ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయిలో తెలంగాణను నిలబెట్టేందుకు పునాదులు వేస్తున్నాం. ఇలాంటి శుభ సందర్భంలో కొందరు రాజకీయ స్వార్థంతో ఫ్యూచర్ సిటీ రావొద్దని, అభివృద్ధి జరగకూడదని ఇబ్బందిపెడుతున్నారు. ఈ రాష్ట్రం మనది.. మనమంతా చేయి చేయి కలిపి, అడుగులో అడుగు వేసి ముందుకు సాగాలి అని తెలంగాణ ప్రజానీకి ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఈ పరిసర ప్రాంతాల్లో కీలక కాల్యానికి కారణమయ్యే ఫాల్మా సిటీని తీసుకువచ్చి, హైదరాబాద్ మహానగరానికి సైతం ప్రమాదంలోకి నెట్టిందని భట్టి విమర్శించారు. తాను కాంగ్రెస్ పక్షాన ఇచ్చిన మాట ప్రకారమే.. నేడు కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వ్యవస్థలను సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. ఈనాడు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలు ఎలా విలసిల్లాయో.. రాబోయే రోజుల్లో 'ఫ్యూచర్ సిటీ' యావత్ తెలంగాణ కీర్తి కిరీటంలో మకుటాయమానమైన మణిహారంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ప్రపంచస్థాయి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ఇక్కడి నిరుద్యోగ యువత కోసం 'స్కిల్స్ యూనివర్సిటీ', అంతర్జాతీయ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి స్థానిక రైతు కుటుంబాలకు పెద్ద ఎత్తున ఆదాయ వనరులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో అడుగుతున్న 'అపూర్వ అభివృద్ధిని చూసి, తమ గ్రామాలు కూడా ఈ అథారిటీలో చేరాలని స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

## 2027 వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ

**దమొదటి తరువాయి**

జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాలు పూర్తవుతాయని, అనంతరం సేకరించిన నివేదికలను కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతకు పంపామని తెలిపారు. వారి సూచనల మేరకు 2027 నాటికి పునరుద్ధరణ డిజైన్లను ఖరారు చేస్తామని చెప్పారు. వర్షాల ముగిసిన వెంటనే 2026 నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ తొలి వారంలో జూన్ చివరి నాటికి బ్యారేజీలను తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైడ్రాలజికల్ అధ్యయనాలతో పాటు జియోటెక్నికల్ బోర్ హోల్ పరిశోధనలు, సాంకేతిక పరీక్షలను వేగవంతం చేశామని తెలిపారు. ప్రస్తుత మేడిగడ్డ బ్యారేజీలో 90 పరీక్షలు 90 శాతం వరకు పూర్తయ్యాయని, బోర్ హోల్ మరియు జియోటెక్నికల్ పరిశోధనలు 80 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ చివరి నాటికి అన్ని పరీక్షలు, పరిశోధనలు పూర్తవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా ఉండేందుకు 40 నుండి 80 మీటర్ల లోతు వరకు బోర్ హోల్స్ తప్పి భూగర్భ పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రత, న్యాయ కమిషన్ పలు నిర్ణయాల, డిజైన్, నిర్వహణ లోపాలను గుర్తించాయి" అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 38,000 కోట్ల అంచనా వ్యయంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేశారు. 2014 నాటికి దాదాపు మూడోవంతు పనులు పూర్తయ్యాయని చెప్పారు. అదే ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 2016-17 నాటికే పూర్తి సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ-డిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచిందని విమర్శించారు. రూ.38,000 కోట్లతో ప్రారంభమైన ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం లక్ష కోట్ల రూపాయలు దాటిందని, కాగ్ అంచనాల ప్రకారం అది రూ. 1.45 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు. "ఇంత భారీ ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ 2023 డిసెంబర్ 7 తర్వాత మూడు బ్యారేజీలు వినియోగంలో లేకపోవడం అత్యంత దురదృష్టకరమైన పరిణామంగా ఆయన అభివర్ణించారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలపై, రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడిందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. పునరుద్ధరణ డిజైన్ కోసం ప్రపంచ ప్రఖ్యాత కన్సల్టెంట్ సంస్థ ఎ ఎమ్ ఐ వై, ఐఐటి బొంబాయితో కలిసి నియమించామని ఆయన తెలిపారు. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నమూనా అధ్యయనాలు, సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తోందని చెప్పారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల వేదికపై చిప్పకుర్తి శ్రీనివాస్‌కు ఘన సత్కారం

**-చిత్రకళా సేవలకు జాతీయ గుర్తింపు..**
**కళారత్న ప్రతాప్ చేతుల మీదుగా సన్మానం.**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10, (సామాజిక తెలంగాణ),:
తెలుగు భాషా వైభవాన్ని చాటుతూ ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరంలో వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల సువర్ణ వేదికపై మంచిర్యాల జిల్లా ముద్దుబిడ్డ, ప్రముఖ చిత్రకారుడు, చిత్రకళా ఉపాధ్యాయుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్‌కు అరుదైన గౌరవం దక్కింది. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో, కళారత్న కత్తిమండ ప్రతాప్ శ్రీనివాస్ చిత్రకళా సేవలను కొనియాడుతూ ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళారత్న కత్తిమండ



ప్రతాప్ మాట్లాడుతూ, చిప్పకుర్తి శ్రీనివాస్ గత రెండు దశాబ్దాలుగా చిత్రకళా రంగానికి చేస్తున్న అమూల్య సేవలు, వేలాది మంది విద్యార్థులకు అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిజంగా అభినందనీయమని అన్నారు. యువ చిత్రకారులకు స్ఫూర్తి పథకంగా నిలుస్తున్న శ్రీనివాస్ సేవలను యావత్ కళా లోకం గర్వంగా గుర్తిస్తుందని ప్రశంసించారు. సన్మానం స్వీకరించిన అనంతరం చిప్పకుర్తి శ్రీనివాస్ భావోద్వేగంగా మాట్లాడుతూ, తన జీవిత లక్ష్యమైన చిత్రకళా సేవను గుర్తించి, ఈ అంతర్జాతీయ వేదికపై ఆహ్వానించి ఆత్మీయ సన్మానం చేసిన శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ కి, ఈశ్వరీ భూషణం జాతీయ అధ్యక్షురాలికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు భాష, సంస్కృతి, చిత్రకళా పరిరక్షణకు తన జీవితాంతం సేవ చేస్తానని దృఢ సంకల్పం వ్యక్తం చేశారు. ఈ అరుదైన సత్కార వేడుకలో పలువురు జాతీయ స్థాయి ప్రముఖులు, కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొని శ్రీనివాస్‌ను అభినందనల వర్షంతో ముంచెత్తారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్**

సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
టేక్మాల్ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం సీఈఓ వెంకటేశం, అధ్యక్షుడు మొగులయ్య ఆధ్వర్యంలో మండలంలోని పాల్వంచ చౌరస్తాలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అధ్యక్షతన ప్రారంభించారు. జొన్నల కొనుగోలు కేంద్రాన్ని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ సత్య నారాయణ, గ్రామ సర్పంచ్ రుక్మిణి బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, టేక్మాల్ సర్పంచ్ సుధాకర్, మాజీ మండల కో ఆప్షన్ మజాహర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సాగర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మండలంలోని రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.3699లకే



కొనుగోలు చేస్తారన్నారు. రైతులు టోకెన్ల ప్రకారం జొన్నల కొనుగోలు జరుపుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రం లో ప్రతి రైతు జొన్నలు కొనుగోలు చేయబడునని ప్రతి ఒక్కరూ కోనుగోలు కేంద్రం సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఐ సి ఏ ఆర్ , ఐ ఐ ఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ లు డాక్టర్ సంగప్ప, డాక్టర్ ఆమసిద్ధ, డాక్టర్ రఫీ, ప్రశాంత్ లు హాజరయ్యి రైతులకు ఉపయోగపడే చిరుధాన్యాల సాగుపై సలహాలు అందించారు. రైతులకు చిరుధాన్యాలను ప్రోత్సహించేందుకు జొన్నలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు, రైతు సంఘం డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి విధానం ఎరువుల నియంత్రణ పాటించాలి

**-పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉన్నత చదువులు చదివించాలి**
**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**
**-ప్రతి ఒక్కరూ ఐదు చెట్లు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి**
**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జయన్న తిరుమలాపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ**




గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (10)
రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పంట మార్పిడి, ఎరువుల వాడకం, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రణాళిక అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి గ్రామసభ జయన్న తిరుమలాపూర్ గ్రామంలోనే నిర్వహించడం జరిగింది, చివరి గ్రామ సభను కూడా మన గ్రామంలోనే నిర్వహించడం జరుగుతోందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇటీవల రెండు రోజులు పాలమూరు జిల్లాలో పర్యటించి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. నీటిని అందించడం ద్వారా గ్రామాలను సస్యశ్యామల చేయవచ్చని ఉద్దేశంతో సీఎం చేస్తున్నారన్నారు. కాబట్టి రైతులు వ్యవసాయ రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించుకోవాలన్నారు. ఎరువులు అత్యధికంగా వినియోగించడం వల్ల భూములలో సారవంతం తగ్గి భవిష్యత్తులో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి ఎరువులు మోతాదుకు మించి వినియోగించకుండా జాగ్రత్త పడాలి అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం ప్రతి ఒక్కరూ 5 చెట్లు నాటాలని సూచించారు. అంతేకాకుండా చెట్లను నరికి వేయడం కూడా ఆపాలని సూచించారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, డ్రెస్సులు అమ్మకాలు

**- గుర్తింపు రద్దు చేయాలి - పిడిఎస్యూ.**
**అధిక ఫీజులు, ఒత్తిడిపై జైపూర్ ఎంఈఓ కు వినతిపత్రం.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10,(సామాజిక తెలంగాణ),:
కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపిస్తూ జైపూర్ ఎంఈఓ కార్యాలయంలో బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యూ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లోనే పుస్తకాలు, టై, బెల్ట్, షూ, డ్రెస్సులు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై అనైతిక ఒత్తిడి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు వసూలు చేస్తూ పేద తల్లిదండ్రులను ఆర్థికంగా చితికిపోయేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాఠశాల ప్రాంగణంలోనే వస్తువులు అమ్ముతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అటువంటి పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పిడిఎస్యు డిమాండ్ చేసింది. విద్య వ్యాపారం కాదని, పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# శ్రీలక్ష్మి ఉమెన్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



జూన్ 10 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)
అమీర్పేట్ లో శ్రీ లక్ష్మీ సోనాబాయ్ టెంపుల్ ప్రాంగణంలో హాస్టల్ నిర్వాహకులు కే అరుణాదేవి కే మల్లికార్జున్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి ఉమెన్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ను ఘనంగా ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాస్టల్ నిర్వాకం ఎమ్మెల్యే తలసానికి ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యే తలసాని హాస్టల్ రిబ్బన్ కట్ చేసి నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామాన శేషు కుమారి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు ముత్యాల హనుమంతరావు, కాసాని ప్రకాష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నరసింహ, కాసాని ప్రదీప్ గౌడ్ , మచ్చ వేణు గౌడ్, గౌలుసుల సత్యనారాయణ, గుడిగ శ్రీనివాస్ యాదవ్, పప్పు భాయ్,కట్ట బలరాం, బి రాజు, శ్రీలక్ష్మి, దుర్గేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమా - కొలను బాల్ రెడ్డి



జూన్ 10 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
సనత్ నగర్ డివిజన్ పరిధిలోని సరిగ్గా నీరు రావడం లేదంటూ కోలన్ బాల్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో కాలనీ వాసులతో కలసి జల మండలి ఎండి సతీష్ కు వినతి పత్రం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, 10 ఏళ్లలో ఎన్నడూ నీటి సమస్య కానీ , నీటి ఎద్దడి కానీ ఎదుర్కోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ఇరవై నాలుగు గంటలు నీటి సరఫరా ఇస్తామని, ఇచ్చిన హామీ మాటలకే పరిమితమైందని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మీర్జా ఖలీల్ బెగ్, కరుణాకర్ రెడ్డి, ఆకుల రాజు, మల్లేష్ యాదవ్ ఆర్ రవి, శ్రీను, ప్రకాష్ గౌడ్, శ్రీనివాసరెడ్డి , సాయిరాం గౌడ్,అనంతరెడ్డి, కుమార్ ,సురేందర్ గౌడ్, లింగం యాదవ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**-బిజెపి జిల్లా కార్యదర్శి నాయి కోటి శామయ్య**



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
తెలంగాణ ప్రభుత్వం రెండో విడతలు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తున్న సందర్భంలో గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబాల నుండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పైన ఉందని బిజెపి జిల్లా కార్యదర్శి నాయికోటి శ్యామయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమ్మరి సిద్ధిరాములు డిమాండ్ చేశారు. బుధవారం లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలకి కాకుండా, విలేకరులు పనిచేస్తున్న మండలంలో ఏ గ్రామంలో గ్రామానికి చెందిన ఆ విలేకరులకు అదే గ్రామంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో కేటాయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో మంజూరి చేస్తున్న (ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద) మంజూరీ అయిన ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుల పేర్లు పెట్టుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా చెప్పుకుంటుందని ఆయన చేశారు. నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్యన వారధిలుగా ఉంటూ, తమ కుటుంబాలను పోషించుకునే స్థితిలో లేకుండా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న విలేకరులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్మూర్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుందర్ కు ఘన సన్మానం



ఆర్మూర్,జూన్ 10 (సామాజిక తెలంగాణ):
అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) జులై 31 నుంచి ఆగస్టు 02 వరకు నిర్వహించబోయే యూత్ కాన్ఫరెన్స్,ఎడ్యుకేషనల్ సెమినార్ కు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీ భాషిత సుందర్ ను ఆహ్వానించారు.దీనితో సుందర్ ను ఆర్మూర్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ తరపున బుధవారం నలంద హై స్కూల్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ,ఆర్మూర్ వాస్తవ్యులు శీభాషత కరస్పాండెంట్,ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా అధ్యక్షుడు సుందర్ కు ఆట తరఫున ఆహ్వానం రావడం గర్వంగా ఉందన్నారు. కార్రక్మమంలో పాల్గొని,వారి యొక్క విలువైన సందేశం ఇవ్వాల్సిందిగా ఆటవారు సుందర్ ను కోరడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భరత్ చంద్ర మల్లయ్య,విద్య ప్రవీణ్ పవార్,రాష్ట్ర నాయకులు కాంతి గంగారెడ్డి,మానస గణేష్,మాజీ మండల అధ్యక్షులు నలంద ప్రసాద్, విద్య గోపి కృష్ణ,కోశాధికారి స్కాలర్స్ వేణు,సెయింట్ పాల్ బబ్లూ,జెంటిల్కిడ్ ప్రకాష్, లిల్లీ ఫుట్ రామక్రిష్ణ, శ్రీమోడల్ మల్లేష్,సిద్దార్థ గంగారెడ్డి,నలంద సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమల్లు కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేసిన ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్



ఆర్మూర్,జూన్ 10 (సామాజిక తెలంగాణ):
ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో బాధిత రాజమల్లు కుటుంబాన్ని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఇటీవల రాజమల్లు ఇల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆయన మాట్లాడుతూ ఎంతో కలిసిమెలిసి ఉండే గ్రామాల్లో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. గ్రామాల్లో కులమతాలకు అతీతంగా మనిషి మనిషికి గౌరవం ఇచ్చుకోవాలన్నారు. ఈ కుటుంబ సభ్యుల ఇంటిపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు,ప్రజా ప్రతినిధులు వచ్చి పరామర్శించడం కాదు తమకు తోచిన విధంగా వారికి అండగా నిలవాలని కోరారు.చట్టం ముందు అందరు సమానమేనని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం నేరమని, ఇలాంటి వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేవలం పరామర్శించడం కాకుండా బాధితులకు తమ వంతుగా అండగా నిలవాలని కోరుతున్నామని అన్నారు. పరామర్శలో మాజీ ఎంపీటీసీ కేసి.ముత్తెన,ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, అర్గుల్ సురేష్,నూకల శేఖర్,వినోద్,దినేష్, భీమయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రజల సూచనలే మార్గదర్శకం

**-మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర**
**-ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా**
**-ముగిసిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" వార్డు సభలు**



నల్లగొండ బ్యూరో, జూన్ 10 (సామాజిక తెలంగాణ )
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక వార్డు సభల కార్యక్రమం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం నాల్గవ, చివరి విడత వార్డు సభల తో విజయవంతంగా ముగిసింది. చివరి విడతలో భాగంగా డివిజన్ నెంబర్లు 11, 31, 32, 33, 34, 35, 36, 37, 41, 43, 47, 48 లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించగా, ప్రజలు, కార్పొరేటర్లు, వార్డు అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా నగర ప్రజల అభిప్రాయాలు, అవసరాలు, సమస్యలు, అభివృద్ధి సూచనలను నేరుగా తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. ప్రజల సహకారం, భాగస్వామ్యంతో నిర్వహించిన వార్డు సభలు నగరాభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. వార్డు సభలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026, ఫోర్ వే వేస్ట్ సెగ్రిగేషన్, "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కింద వర్షపు నీటి సంరక్షణ, వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రైనేజీల నిర్వహణ, నిరంతర తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ, రహదారులు, వీధి దీపాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, హరితహారం మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి వార్డులో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు మరియు సూచనలు స్వీకరించారు. అందిన ప్రతిపాదనలను నమోదు చేసి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో నాలుగు విడతలుగా నిర్వహించిన వార్డు సభలు విజయవంతంగా పూర్తికావడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన గౌరవ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు మరియు నగర ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలు మరియు అవసరాలను సమగ్రంగా పరిశీలించి భవిష్యత్ నగరాభివృద్ధి ప్రణాళికల్లో పొందుపరుస్తామని, ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని కమిషనర్ స్పష్టం చేశారు. "ప్రజలతో కలిసి – ప్రజల కోసం – ప్రజల అభివృద్ధే మా లక్ష్యం" అనే భావనతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

**-టి.ఎస్.యు టి.ఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ**

నల్లగొండ బ్యూరో, జూన్ 10 (సామాజిక తెలంగాణ )
టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ కార్యాలయం లో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చిత్తశుద్ధితో పని చేస్తున్నది. అదే సమయంలో బడి ఈడు పిల్లలు ఉన్న ఆవాస ప్రాంతాలలో ఏ బడి కూడా మూతపడకుండా చూడాలని టి . ఎస్.యు.టి.ఎఫ్ డిమాండ్ చేస్తున్నది. నల్లగొండ జిల్లా లో కొంతమంది ఉపాధ్యాయులు తాము వేతనం తీసుకుంటున్న పాఠశాల లో కాకుండా వారికి అనుకూలంగా ఉండే పాఠశాలకు డిప్యూటేషన్ల కొరకు అప్పుడే పైరవీలు ప్రారంభించారని. విద్యార్థుల అవసరం కొరకు కాకుండా, ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా, విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే, కొంతమంది ఉపాధ్యాయులకు అక్రమంగా డిప్యూటేషన్ చేయడాన్ని ఖండించారు. అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, అక్రమాలకు తావు లేకుండా, నిబంధన ప్రకారం, పాఠశాల ప్రయోజనం కొరకు, విద్యార్థుల ప్రయోజనం కొరకు మాత్రమే సర్దుబాటు ఉండాలి తప్ప ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం డిప్యూటేషన్లు చేయవద్దని ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే జిల్లా విద్యశాఖ అధికారి దృష్టి కి తీసుకువస్తూ నల్లగొండ జిల్లాలో ఇష్టారాజ్యంగా, యథేచ్ఛ గా కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్ల పర్వం జిల్లా విద్యాశాఖను అభాసుపాలు చేస్తున్నది. వెంటనే ఈ అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, వారు వేతనం తీసుకునే పాఠశాలలోనే విధులు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోగలరని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.ఎస్.యు.టి.ఎఫ్) నల్లగొండ జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేసారు. కొందరి స్వార్థ ప్రయోజనం కోసం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేసి, ఉపాధ్యాయుల పని సర్దుబాటు, శాస్త్రీయంగా, పారదర్శకంగా మిగులుగా ఉన్న ఉపాధ్యాయులందరిని, అవసరమున్న పాఠశాలలకు సర్దుబాటు చేసి, అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేయాలని విజ్ఞప్తి చేస్తూ, అలా కాకుండా కేవలం ఉపాధ్యాయుల ప్రయోజనం కొరకు మాత్రమే డిప్యూటేషన్లు ఇస్తే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆందోళన కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అనంతరం నల్లగొండ జిల్లా విద్య శాఖ అధికారి సుసిందర్ కి మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, ఎఫ్ . డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బి.అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.అరుణ, జిల్లా కార్యదర్శులు, జిల్లా కమిటీ కన్వీనర్ లు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ ఐకేపీ సెంటర్ నిర్వాహకుడి తీరుపై రైతుల ఆగ్రహం

**-వడ్ల కొనుగోలులో తీవ్ర జాప్యం 10 రోజులు గడిచినా ట్యాబ్ ఎంట్రీలు నమోదు కాక రైతుల ఆందోళన**



దౌల్తాబాద్,జూన్ 10 (సామజిక తెలంగాణ )
దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదు అన్న సామెతను తలపించేలా దౌల్తాబాద్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి సీజన్‌లో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకు రైతులు నెలల తరబడి ఎదురుచూసినప్పటికీ, కొనుగోలు ప్రక్రియలో చోటుచేసుకుంటున్న జాప్యాలు వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికీ, స్థానిక స్థాయిలో నిర్వహణలో లోపాల కారణంగా రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆరోపిస్తున్నారు. దౌల్తాబాద్ ఐకేపీ కేంద్రంలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేసి పది రోజులు గడిచినప్పటికీ, సంబంధిత ట్యాబ్ ఎంట్రీలు నమోదు చేయకపోవడంతో రైతులు చెల్లింపుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల కథనం ప్రకారం, ధాన్యం కేంద్రానికి తరలించి తూకం వేసి కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాతే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ అవుతాయి. అయితే కొనుగోలు జరిగిన పది రోజులు గడిచినా ట్యాబ్ ఎంట్రీలు నమోదు కాకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై ఐకేపీ సెంటర్ నిర్వాహకుడు యాదగిరిని రైతులు ప్రశ్నించగా, మిల్లు యాజమాన్యంతో మాట్లాడిన తర్వాత ట్రక్ షీట్ నమోదు చేస్తాం అని సమాధానం ఇచ్చినట్లు రైతులు తెలిపారు. మిల్లు యాజమాన్యంతో సంప్రదింపుల పేరుతో ట్యాబ్ ఎంట్రీలు వాయిదా వేయడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ పనుల కోసం చేసిన అప్పులు తీర్చాల్సి ఉండటం, తదుపరి పంటల సాగుకు అవసరమైన పెట్టుబడులు సమకూర్చుకోవాల్సిన పరిస్థితుల్లో చెల్లింపుల జాప్యం రైతులపై అదనపు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా, క్షేత్రస్థాయిలో నిర్లక్ష్య ధోరణి కారణంగా రైతులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దౌల్తాబాద్ ఐకేపీ కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయించి, రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యాలకు కారణమైన అంశాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేసి ధాన్యం కొనుగోలు అనంతరం ఆలస్యం లేకుండా ట్రక్ షీట్లు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే వార్డు సభలు

**-ప్రజల గడప వద్దకే పాలన తీసుకెళ్లే లక్ష్యంతో వార్డు సభలు నిర్వహిస్తున్నామని,**
**-ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని సత్వర పరిష్కారానికి ఇవి దోహదపడతాయని 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ అన్నారు.**



సామాజిక తెలంగాణ జూన్ 10 ఇల్లందు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని 22వ వార్డు వాటర్ ట్యాంక్ ఆవరణలో మున్సిపల్ ఆధ్వర్యంలో వార్డు సభ జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డులో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రజల సూచనల మేరకు ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే - ూ×= పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోవాలని, దీని ద్వారానే భవిష్యత్తులో అన్ని సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. సభలో ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. నూతన పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో పేర్ల మార్పు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయి. స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరిస్తామని కౌన్సిలర్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ సందీప్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డు సభలు నిరంతర ప్రక్రియ అని, ప్రతి నెలా ఒకసారి నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్ ఆఫీసర్ జగదీశ్వరి, వార్డ్ ఆఫీసర్ రజిని, జిపిఓ వెంకటరమణ, ఆర్పి మమత, అంగన్వాడి టీచర్లు సక్కుబాయి, యాకమ్మ, కాంగ్రెస్ నాయకులు కోలపురి ఝాన్సీ, ఆలేటి చిన్ని, వార్డు పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ధరలు పెంచిన మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**-రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు**
**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**






నల్లగొండ బ్యూరో, జూన్ 10 సామాజిక తెలంగాణ)
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపిందని, ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ.. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి ఆధ్వర్యం లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు మండుటెండలను సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల పెరుగుదలతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో గ్యాస్ నిలువలు పుష్కలంగా ఉన్నాయని రేట్లు పెంచే ఆలోచన లేదని చెప్పి ఎన్నికలు అయిపోగానే ఒక నెలలోనే మూడుసార్లు పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం విచారకరమని అన్నారు. మోడీ ప్రభుత్వం ఆలపిస్తున్న విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతూ ధనవంతులు మరింత ధనవంతులుగా పేదవాళ్లు మరింత పేదవారిగా మారుతున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసాను రెండు ఎకరాలకు పరిమితం చేయడం సరికాదని, సాగు చేస్తున్న ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం అందేలా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ సమానంగా చేరేలా చూడాలని, పక్షపాత ధోరణి అవలంబిస్తే గత ప్రభుత్వానికి ఎదురైన ప్రజా వ్యతిరేకతే ఈ ప్రభుత్వానికీ ఎదురవుతుందని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎల్-1, ఎల్-2 పేర్లతో జాప్యం జరుగుతోందన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేసి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ నుంచి మినహాయింపుకు గురైన రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం,ఆర్ అంజచారి,టి. వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య తూము బుచ్చిరెడ్డి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ధర్నాలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ,బి జగన్ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు నేతృత్వంలోని కళాకారుల బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆలపించిన చైతన్య గీతాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# గంజాయి, డ్రగ్స్, సైబర్ క్రైమ్‌లను అరికట్టాలి

**-డీవైఎఫ్ఐ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు కి, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి వినతి**







నల్లగొండ బ్యూరో, జూన్ 10 (సామాజిక తెలంగాణ )
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు కి, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి డీవైఎఫ్ఐ ఆధ్వర్యం లో గంజాయి, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, బ్యాంకింగ్ మోసాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం, సైబర్ నేరాలపై అప్రమత్తత పెంచడం సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, డీవైఎఫ్ఐ నాయకులు ఆడెపు రమేష్, గోలి సాయికిరణ్, కూరాకుల బాలు తదితరులు పాల్గొన్నారు.

# గొడుగుపల్లిలో ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ

**- సీజనల్ వ్యాధులు, ఓటరు జాబితా సవరణ, సాగునీటి నిర్వహణపై అవగాహన.**





దౌల్తాబాద్ జూన్ 10(సామజిక తెలంగాణ )
దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే సన్న వడ్ల సాగు ప్రాధాన్యత, ప్రయోజనాలపై చర్చించారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై గ్రామస్తులకు వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, జాబితాలోని తప్పుల సవరణ, అర్హత లేని పేర్ల తొలగింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా వానాకాల పంటలకు సాగునీటి సదుపాయాలు, కాలువలు, చెరువుల నిర్వహణ, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మద్దెల స్వామి, ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి మల్లేశం,వార్డు సభ్యులు కర్రె మహేశ్, మద్దెల భాగ్యలక్ష్మి, మల్లేశ్, దుర్గని నర్సింలు, సత్త లింగం, అంగన్‌వాడీ టీచర్, ఇతర అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బూతూర్కర్ లో ఎక్కడి సమస్యలు అక్కడే

**- పట్టించుకోని అధికారులు**





సామాజిక తెలంగాణ ప్రతినిధి
వట్ పల్లి మండల భూత్కూర్ గ్రామంలో మోరీల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గ్రామంలోని వర్షాకాలం వచ్చినప్పటికీ పరిశుద్ధం చేయటం లేదని అందువలన దోమల ఎక్కువ అవడంతో రోగాలు వచ్చే అవకాశం ఉందని వెంటనే అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలకు కాపాడాలని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.


## దౌల్తాబాద్‌లో సీసీ రోడ్లకు రూ.20 లక్షల నిధులు కోరుతూ ఎమ్మెల్యేకు వినతి



దౌల్తాబాద్, జూన్ 10 (సామజిక తెలంగాణ )
మండల కేంద్రమైన దౌల్తాబాద్ గ్రామంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు గ్రామంలోని వివిధ వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం అత్యవసరమని గ్రామ సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. గ్రామాభివృద్ధి పట్ల సానుకూలంగా స్పందించి సుమారు రూ.20 లక్షల నిధులు మంజూరు చేసి గ్రామ ప్రజల చిరకాల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పరిశుభ్రతకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కేంసారం నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు ముక్కెర నర్సింలు, కర్రోళ్ల మల్లేష్, జాలిగామ శివకుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**-మండల తాసిల్దార్ తులసి రామ్**
**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్**



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి



పేద ప్రజల అభ్యున్నతే ద్యేయంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టేక్మాల్ మండల తహశీల్దార్ తులసిరాం ,మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నరు .గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు "దామోదర రాజనర్సింహ"కృషితో టేక్మాల్ మండలానికి మంజూరైన 4104756/-విలువగల 41 కళ్యాణలక్ష్మి ,1059000/-విలువగల 39 సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని స్థానిక "రైతు వేదిక"లో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు,సొసైటీ డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఎస్టి సెల్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



మక్తల్ 10 జూన్ (సామాజిక తెలంగాణ)
మక్తల్ నియోజకవర్గం లోని కృష్ణ మండలం తంగిడి గ్రామంలో 11వ తేదీ గురువారం రోజు వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి తంగేడి గ్రామ సర్పంచ్ కృష్ణా మండలం కాంగ్రెస్ నాయకుల సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో తంగిడి గ్రామశీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కారి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు కృష్ణ మండలంలోని తంగిడి ఐనపూర్ కుసుమూర్తిడ చేగుంట పరిసర ప్రాంతాల ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కంటి సమస్యలున్న వారికి వైద్యులు సూచించిన మేరకు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు ఉచిత రవాణా ఖర్చులు ఉచిత మందులను సైతం అందజేయడం జరుగుతుందని అన్నారు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఢిల్లీలో మల్లిఖార్జున ఖర్గే గారిని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి

**- రాజ్యసభ కు నామినేషన్ వేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**



మక్తల్ 10 జూన్ (సామాజిక తెలంగాణ)
ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గారిని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కర్నాటక రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేషన్ వేసిన సందర్భంగా తన రాజకీయ గురువు అయిన మల్లిఖార్జున ఖర్గే గారిని ప్రత్యేకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు గా మల్లిఖార్జున ఖర్గే లోక్ సభ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారి నేతృత్వంలో ఇటీవల కేరళం రాష్ట్రం లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా వారి ధీర్ఘకాల సేవలను కొనియాడారు రాబోయే రోజుల్లో ఖర్గే రాహుల్ గాంధీ గార్ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని ఘన విజయాలు సాధించాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు

# హిందూ ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

ఆర్మూర్,జూన్ 10 (సామాజిక తెలంగాణ):
ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగేష్ శర్మ గురుస్వామి అన్నారు. బుధవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ బుధవారం మాస పూజా కార్యక్రమానికి ఆయన హాజరై అయ్యప్ప ఆలయంలోపూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాదం వితరణ కార్యక్రమానికి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి నగేష్ శర్మ మాట్లాడుతూ ప్రతినెల 2వ బుధవారం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని,ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెరగాలని ఆయన అన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. అన్న ప్రసాదం కార్యక్రమానికి పూర్తి ఖర్చులు భరించిన ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అయ్యప్ప కరుణ కటాక్షాలు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు పుట్టి మురళి, మీసాల



రవి,కోశాధికారి గాజారెడ్డి నర్సారెడ్డి, సహాయ కోశాధికారి షేర్ ఒడ్డెన్న, పెంట జలంధర్, జనార్దన్ గౌడ్,పోల సుధాకర్ ,మసాల సత్యనారాయణ, బాలాజీ గంగామోహన్ ,జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుళ్ల సత్యనారాయణ ,డైరెక్టర్ నూతుల నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి, కౌన్సిలర్లు సడక్ వినోద్ ,నర్మే నవీన్, భూపేందర్, గంగూలీ, బొప్పెన ప్రసాద్ ,కలిగోట గంగాధర్ ,నూతల శ్రీనివాస్, తిరుపతిరెడ్డి,దత్తు గురుస్వామి,పూల నర్సయ్య, అశోక్,ఉదయ్,శ్రీహరి, మీసాల రాజేశ్వర్,పూజ నరేందర్,నందు,పూల ప్రసాద్,గంగాధర్ గౌడ్,రవి, నోముల నవీన్ రెడ్డి,కౌటిక విజయ్,లీడర్ శీను, గంగాధర్, శుభం ,నవీన్, మహేష్ మోటార్స్ మహేష్, నరేష్, వరుణ్, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-బండరాయిపాకుల గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది**
**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాము**
**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద సత్యశిలారెడ్డి**



గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (10):
ఏళ్ల తరబడి సర్వం కోల్పోయి ముంపుబాధితుల కన్నీటి గాథలను గత పాలకులు పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం వారి జీవితాల్లో కొత్త ఆశల వెలుగులు నింపుతోందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద సత్యశీలా రెడ్డి అన్నారు. బుధవారం రేవల్లి మండలంలో ముంపు గ్రామమైన బండరాయిపాకులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముంపు బాధితుల వెతలను తీర్చేందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గత పాలకుల హయాంలో ముంపు బాధితుల గోడు వినిపించుకోకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కార మార్గాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఆర్ అండ్ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) కమిటీకి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, కమిటీ తీర్మానాలు, సూచనలు, సలహాల మేరకు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు. గ్రామస్తులు తమ సమస్యలను, ముంపు బాధితుల ఇబ్బందులను ఆర్ అండ్ ఆర్ కమిటీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు. ముంపు గ్రామమైన బండరాయిపాకుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కోసం రూ. 1 కోటి 21 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో గ్రామ రూపురేఖలు మారనున్నాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఆర్ అండ్ ఆర్ కమిటీ సూచనలు, తీర్మానాల మేరకు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సత్యశీలా రెడ్డి స్పష్టం చేశారు. ముంపు బాధితుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం, సేవలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి నిరాశలో మగ్గిన ముంపు బాధితుల జీవితాల్లో ఆశాకిరణాలు నింపుతూ, అభివృద్ధి ఫలాలు వారి గడప దాకా చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేపడుతున్న చర్యలు గ్రామ ప్రజల్లో కొత్త నమ్మకాన్ని, భవిష్యత్తుపై కొత్త ఆశలను కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండలం పార్టీ అధ్యక్షుడు సుల్తాన్ అలీ, సింగిల్ విండో అధ్యక్షుడు రఘు, సర్పంచులు రాజు, రాజయ్య, నీలమ్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ సభ్యులు సిరిమల్లేష్, తిరుపతయ్య, నాయకులు బాల్ రెడ్డి, పర్వతాలు, మిద్దె స్వామి, తెప్ప మహేశ్వరం, బాలస్వామి పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు విద్యార్థులే పునాదులు ప్రిన్సిపల్ ఎన్ వి అనుష - శాంతి టాలెంట్ స్కూల్ లో ఘనంగా 10వ తరగతి సక్సెస్ మీట్

జూన్ 10 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
సనత్ నగర్ శాంతి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్వి అనుష, కరస్పాండెంట్ కె ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన టెన్త్ క్లాస్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కె ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా టెన్త్ క్లాస్ విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్లతో పాసైనందుకు విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ప్రతి విద్యార్థి మంచిగా చదువుతూ రాబోయే కాలంలో ఒక క్రమశిక్షణతో పట్టుదలతో విజయాన్ని సాధించి మంచి మంచి




ఉద్యోగ హోదాలలో ఉండాలని తల్లిదండ్రులు ఆశలను నెరవేర్చాలని ఆకాంక్షించారు, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ముందుగా శాంతి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయులకు గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గురువులు లేకపోతే విద్యా బోధనలు లేవని అటువంటి గురువులకు జన్మజన్మల రుణపడి ఉంటామని ఈ శాంతి టాలెంట్ స్కూల్లో విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతను సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా గోపులారం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి 10,జూన్ ( సామాజిక తెలంగాణ ).

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శంకర్పల్లి మండలం గోపులారం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ ఏపీఓ నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు, పంట మార్పిడి, ఎరువుల వాడకం, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, సహా తదితరాల అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ....... రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేరువేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక విడతలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు. రాబోయే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు





ప్రజారక్షణ చర్యలపై చర్చించారు. వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం ప్రతి ఒక్కరు ఐదు చెట్లు నాటాలని సూచించారు. గ్రామంలో ప్రతి వార్డులో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు మరియు సూచనలు స్వీకరించారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని సర్పంచ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, అధికారులకు ,మహిళా సంఘాలకు, మీడియా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు."ప్రజలతో కలిసి -ప్రజల కోసం-ప్రజల అభివృద్ధి మా లక్ష్యం " అనే భావనతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు.

# బీఎస్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా మిద్దె మహేష్ నియామకం

గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (10):

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడిగా మిద్దె మహేష్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ నియమించారు. ఈ మేరకు బుధవారం అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి చేసిన కృషి, పార్టీ పట్ల అంకితభావం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాట స్ఫూర్తితో పనిచేస్తున్న నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. నియామక పత్రం అందుకున్న అనంతరం మిద్దె మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వనపర్తి జిల్లాలో బీఎస్పీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.బహుజన సమాజం అభ్యున్నతే బీఎస్పీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో



పాటు కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ, గృహ, ఉపాధి, విద్య, వైద్య సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే బాధ్యతాయుత ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి జిల్లాలో బీఎస్పీకి మరింత బలమైన పునాది వేస్తామని తెలిపారు.వచ్చే రోజుల్లో జిల్లాలోని ప్రతి మండలంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, బహుజనుల హక్కులు, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం పార్టీ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బదుగం కార్తీక్, ఆంజనేయులు యాదవ్, గోవర్దన్, హుస్సేన్, వినోద్, వీరబాబు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మిద్దె మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం**
**-సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్.**

కొల్లారం, జూన్ 10( సామాజిక తెలంగాణ):-

రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ ఏర్పాటు చేశారు ఫారెస్ట్ పోలీస్ అంగన్వాడి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు గ్రామంలో ఉన్న సమస్యలపై సర్పంచ్ సంగమేశ్వర్ గ్రామస్తులను అడిగి తెలుసుకు న్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తడి పొడి చెత్త పారిశుద్ధ్యం సమస్యలు లేకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చేసానని తెలిపారు కొంతమంది ఉన్న ఎదుగుదలను తో పాటు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తే ఓర్వలేక తనపై అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని ఎవరు పలికారు ఏదైనా సమస్య ఉంటే గ్రామసభ ఏర్పాటు చేశామని అందులో వారి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని



సూచించారు గ్రామాలలో పెద్దమ్మ ఆలయం వద్ద డ్రైనేజ్ తాగునీరు సమస్య త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు అనంతరం ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ చేతులను పెంచి పర్యావరాణి పరిరక్షించాలని సూచించారు. అటవీని ఎవరైనా ఆక్రమి స్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూచించారు వ్యవసాయ కి సంబంధించిన సమస్యలు ఏఈఓ నిరోషా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు సాగుచేసినందుకు సబ్సిడీ ద్వారా విత్తనాలతో పాటు పరికరాలు అందించడం



జరుగుతుందని సూచించారు. అలాగే ఎస్సై మోహినోద్దీన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలని సూచించారు డ్రంకెన్ డ్రైవ్ లో దొరికితే వారికి పదివేల జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తో పాటు కారులో సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు నిరోషా శారద పంచాయతీ కార్యదర్శి వాడు సభ్యులు ఉపసర్పంచ్ శ్రీశైలం పాల్గొన్నారు

# జెలసి

కూకట్పల్లి : సామాజిక తెలంగాణ.

జెలసి కొందరికి దేవుడిచ్చిన శాపం
వ్యక్తి అందాన్నో వర్చస్సునో
ప్రతిభనో పరిణతనో
ఎత్తునో ఎదుగుదలనో
చేరుకోలేని దౌర్భాగ్యం
వాడి వికల మనసును
ప్రస్ఫుటం చేస్తుంది
జెలసి వెక్కిరిస్తుంది
వెటకరిస్తుంది
మరికొందరి జెలసి గాళ్ళ
మనువుతో సకిలిస్తుంది
కాల్జారుతుంది
ఓటములు, ఆటంకాలులూ అవరోధాలూ.. ఎన్నెనారానీ..
విత్తు ధరణిని చీల్చి
నింగికేగి ఫల మిచ్చినట్లు
ప్రతిభ కలవాడి పయన మాగదు
మూర్ఖుడి ద్యాసంతా
పెంట పురుగు సంతోషమే...
ప్రతిభతోనో పరిణితతోనో
అధిగమించాలని కాదు
కుళ్ళు తో కుమిలిలిపోతూ
వ్యర్థజీవిత లక్ష్యాలతో
తన సమయం కోల్పోవడమే
పాయసం విలువ
పందికి తెలినట్లే...
రాజు విలువ పిచ్చోడికేం తెలుసు
సమయం విలువ సన్యాసికేం తెలుసు
నీచ పిచ్చోడు రాజుకంటే
మూర్ఖుడు
మళ్ళీ పుడతావా ఏంది..
విజేతైనా పరాజితైన
లక్ష్యశుద్దే కారణం
విజయంపై విజేత లక్ష్యం
విజేతపై కుళినుడిలక్ష్యం
ఎన్ని కుట్రలు దాటితే
విజయం వరిస్తుందో
విజేతకు తెలిసినంత
కుత్సితుడికేం తెలుసు..
విజేతల విజయగర్వమే
పిశాచగణాల గెలవటం



-కొండూరి. కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్, సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్.

# గోదూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామానికి చెందిన దివంగత సోమ శ్రీనివాస్ 51వ జయంతి సందర్భంగా మిచ్ఛమ్మ చారిటబుల్ ట్రస్ట్, మైత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సుమారు 250 మందికి పైగా గ్రామస్తులు వినియోగించుకుని వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా మైత్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ వైద్యుడు డాక్టర్ జె.ఎన్. వెంకట్ ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సూచనలు అందించింది. బృందంలో డాక్టర్ ఆదిత్య శ్రీరామశాస్త్రి, డాక్టర్ తరుణ్ (ఎముకల నిపుణుడు), డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ బండి రాజేష్, ఉపసర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్, కరుణాకర్, సురకంటి లింగారెడ్డి, బండి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**-నాటిన చెట్లను సంరక్షించాలి**
**-సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్**

భువనగిరి,జూన్ 10సామాజిక తెలంగాణ



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భువనగిరి,జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి పట్టణ సర్కిల్,ఇన్స్పెక్టర్ రమేష్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ తో కలిసి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు.గంజాయి వినియోగ దారులతో కలిసి జిల్లా హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డ్రగ్స్ వినియోగదారుల్లో సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.అదే విధంగా ప్రజలు మత్తు పదార్థాల కు దూరం గా ఉండాలని వారిలో సానుకూల మార్పు,పరివర్తన తీసుకురా వడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ డి.రాంప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్,లక్ష్మీ నరసయ్య డి అడిక్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు పరిశీలించిన రాష్ట్ర స్థాయి అధికారులు



**మక్తల్ 10 జూన్ (సామాజిక తెలంగాణ)**
తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో గోలపల్లి గ్రామ శివారులో 200 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ చంద్రసేనారెడ్డి ఇంజనీరింగ్ అధికారులు రాము నిరంజన్ సత్యపాల్ బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వీలైనంత వేగవంతంగా చేయాలని సంవత్సరం కాలంలోపు పనులు పూర్తి చేసి ఇంటిగ్రేటెడ్ స్కూలును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు వేలాది మంది విద్యార్థులు ఒకేచోట కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్య ను అభ్యసించేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని అన్నారు వారితోపాటు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్వూరి రవికుమార్ నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నీటిపారు దల, రహదారు లు, వ్యవసాయం ఇలా అన్ని రంగాలలో నల్గొండ జిల్లా ను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు



**నల్గొండ బ్యూరో. జూన్ 10 సామాజిక తెలంగాణ**
రాష్ట్ర రోడ్లు, భవనా లు, సినిమాటోగ్రఫీ శా ఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తె లిపారు. రైతు సంక్షే మం ప్రధాన ధ్యేయంగా తమ ప్రభుత్వం రైతుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. బుధ వారం ఆయన న ల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాల యం ఇందిరా భవ న్ లో జిల్లా అధికారులతో సాగునీటి ప్రా జెక్టులు, రహ దారు లు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.నల్గొండ జిల్లా అంతటికి సాగునీరు అందించి జిల్లాను సస్య శ్యామలం చేయడమే ధ్యేయమని, అందుకే ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, బ్రాహ్మణ వెల్లెముల ,ఎస్ఎల్బీసీ సొరంగం వంటివి చేపట్టినట్లు తెలి పారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద పెండింగ్లో ఉన్న మైనర్లు, సబ్ మైనర్ల పై ఇరిగేషన్ అధి కారులతో సమీక్ష నిర్వహించారు. కాగా నార్కెట్ పల్లి మం డలం కొండపాకోని గూ డెంలో ఒక రైతుకు సంబంధించిన పొలంలో 40 మీటర్ల మేర కాలువ పనులు ఆగిపోయిన వి షయం అధికారులు మంత్రికి దిష్టికి తీసుకు రాగా , జిల్లా కలె క్టర్ నిదుల నుండి రైతుకు నష్టపరిహారం మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి అక్కడికక్కడే కలె క్టర్ ను ఆదేశించారు

## ముస్లిం మైనార్టీలకు నాణ్యమైన విద్యకు కృషి



**నల్గొండ బ్యూరో జూన్ 10 సామాజిక తెలంగాణ**
నల్లగొండ : ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ తో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తు న్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మం త్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన న ల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క లో 44 లక్షల రూపా యల వ్యయంతో నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నూతనంగా నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల నిర్మాణ ప నులు రేపటినుండి ప్రారంభమవుతాయని, అవసరమైతే కో టి రూపాయల వరకు ఖర్చు చేసి మంచి భవనాన్ని నిర్మిస్తా మని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు.గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉర్దూను రెండవ భాషగా చే యడం జరిగిందని, సచార్ కమిటీ సిఫారసుల మేరకు ము స్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. విద్య, ఉద్యోగాలలో ముస్లింలకు రిజర్వే షన్లు కల్పిస్తున్నామని, రిజర్వేషన్ తో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విద్యతో పాటు, ఏఐ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతున్నదని, ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి ఎమ్మెల్యే గాంధి



**కూకట్ 10 జూన్ (సామాజిక తెలంగాణ)**
ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , సి ఎం సి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులు మరియు ఎలక్ట్రికల్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టడం జరిగినది అని అధికారులను పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పి ఏ సి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియు రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై , నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,ాాజ చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు సి ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ గోవర్ధన్, ఏ ఈసాయి యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జలమండలి డి జి ఎం శ్రీనివాస్ రాజు,. ఎలక్ట్రికల్ డి ఈ శ్యామ్ నాయకులు ,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసే గడువును ప్రకటించా

**- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**
**-తెలంగాణకు కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్రం వినియోగించుకోవడం లేదన్న డీకే అరుణ**
**- హామీలు అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని డీకే అరుణ హెచ్చరిక**
**-షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభం**
**- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పరిశీలన చేసిన ఎంపీ డీకే అరుణ**



**షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ) జూన్ 10 :**
షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎంపీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించి మీడియాతో మాట్లాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, 4,399 రోజుల పాటు ప్రధానిగా సేవలందించి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాల్గవ స్థానానికి తీసుకువచ్చారని అన్నారు.మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. జనధన్ ఖాతాలు, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రైతులకు పీఎం కిసాన్, కోవిడ్ సమయంలో ఉచిత వ్యాక్సినేషన్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పాలమూరు --రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక భాగమని పేర్కొన్న డీకే అరుణ, 2013లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టుకు అవసరమైన జీవోలను జారీ చేయించినట్లు గుర్తు చేశారు. పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసలు రూపురేఖలను మార్చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పెండింగ్ ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. పాలమూరు-- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ రాజకీయ నినాదంగా మార్చిందని, రాష్ట్ర విభజన సమయంలోనే జాతీయ హోదా ఎందుకు సాధించలేకపోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో విఫలమయ్యారని ఆరోపించిన ఆమె, మహిళలు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావలసిన నిధులను నిష్పక్షపాతంగా విడుదల చేస్తోందని, వాటిని సమర్థంగా వినియోగించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో స్వల్ప వర్షానికే రహదారులు జలమయం అవుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయని పేర్కొన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో రహదారులు, రైల్వే స్టేషన్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ తదితర పెండింగ్ ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొందుర్గ్ మండలంలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ప్రజల్లో ఆందోళన ఉందని, ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకోవాలని సూచించారు.అలాగే కొందుర్గ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని, జిల్లా వైద్యాధికారులు వెంటనే అవసరమైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీకే అరుణ కోరారు..

# ప్రజలతో మమేకమైన ప్రజా పాలన గ్రామసభలు

**- జైపూర్ మండలం 20 గ్రామాల్లో సజావుగా ముగిసిన ప్రత్యేక సభలు..**
**- ప్రజా పాలనలో భాగంగా 'అరైవ్-అలైవ్'.**
**-రోడ్డు భద్రతా అవగాహన ఐదు గ్రామాల్లో.**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10, సామాజిక తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జైపూర్ మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలు బుధవారంతో విజయవంతంగా ముగిశాయి. మండలంలోని బెజ్జాల, శెట్పల్లి, టేకుమట్ల, ఇందారం, రామారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉదయం 10 గంటలకు సర్పంచ్‌ల అధ్యక్షతన చివరి దశ సభలు జరిగాయి. ఈ సభల్లో ఓటర్ లిస్ట్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియ, వర్షాకాల సంసిద్ధతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవివరంగా వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు ఎస్ డబ్ల్యూ ఎం - 2026, తడి-పొడి చెత్త వేరుచేసి సేకరణ, సెగ్రిగేషన్ షెడ్‌లో కంపోస్ట్ ఎరువు తయారీపై ప్రజలకు అవగాహన కల్పించారు. తాగునీటి పరిరక్షణ, జల సంరక్షణ, మొక్కలు నాటడం, వ్యవసాయ పంటల వైవిధ్యకరణ ప్రాధాన్యతను తెలియజేశారు. ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచుకోవాలని సూచించారు. అకాల వర్షాలు, అగ్ని ప్రమాదాలు తదితర విపత్తుల సమయంలో సహాయ చర్యల కోసం గ్రామస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సభల ముగింపులో అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ




చేయించారు. ఇదే కార్యక్రమంలో భాగంగా జైపూర్ ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో పీఎస్ సిబ్బందితో కలిసి ఇందారం, టేకుమట్ల, బెజ్జాల, రామారావుపేట, షెట్పల్లి గ్రామాల్లో 'అరైవ్-అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. వాహనదారులకు రక్షణాత్మక డ్రైవింగ్ ప్రాముఖ్యత, అతివేగం, తప్పుడు మార్గంలో డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై సవివరంగా వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపడం మహాప్రమాదమని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని పదేపదే హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యమే ప్రాణాలకు ముప్పు తెస్తుందని, అందరూ సురక్షితంగా ఇంటికి చేరడమే 'అరైవ్-అలైవ్' లక్ష్యమని ఎస్ఐ స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు ఈ అవగాహన కార్యక్రమానికి ఉత్సాహంగా స్పందించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు వేముల ప్రవంతి, జాగటి సరస్వతి, బల్ల వెంకటేష్, ఫయాజుద్దీన్, పులి రాజశేఖర్, ఎంపీడీఓ జి సత్యనారాయణ, డీపీవో విద్యాసాగర్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, ప్రత్యేక అధికారులు, పోలీస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్థాయి సిబ్బంది, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా పాలన విజయవంతానికి అందరూ సహకరించారు.

# ఘనంగా హైదర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ డి. నిఖిల్ జన్మదిన వేడుకలు



కూకట్పల్లి సామాజిక తెలంగాణ. హైదర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ డి. నిఖిల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి ఛైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అరెకపూడి గాంధీ చేతుల మీదుగా నిఖిల్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిఖిల్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలిని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,నాయినేని చంద్రకాంత్ రావు,ఎర్రగుంట్ల శ్రీనివాస్ ,ధర్మపల్లి గోపాల్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీ.ఐ జాకీర్ షరీఫ్, రాహుల్ అన్న, హరి అన్న , యాసిన్ భాయ్,రూబెన్, చాట్ల రవి , దామోదర్ అన్న,శివ రెడ్డి ,శివ ముదిరాజ్ , శ్రీకాంత్,కిరణ్ ,రాకేశ్ ,మహేందర్ , సామ్యూల్ , సంజీవ్,రఘు ,ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు మిత్రబృందం పాల్గొని నిఖిల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**-రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం**
**-ప్రమాణ స్వీకారోత్సవం షాద్ నగర్ పట్టణ కేంద్రం పద్మశాలి భవన్ లో నిర్వహించారు.**
**-ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్ నగర్ సామాజిక తెలంగాణ జూన్ 10: ఫరూఖ్ నగర్ మండల్ ఐ ఫోకస్ ఫోటో ఄ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర మీడియా చైర్మన్ శేఖర్ గౌడ్ రాష్ట్ర అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాల గురించి కుటుంబ భరోసా నిర్వహణ గురించి,ఫోటోగ్రాఫర్ల సమస్యలను ఎమ్మెల్యే కి వివరించగా ఎమ్మెల్యే శంకర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఫరూక్ నగర్ అసోసియేషన్ కు అన్ని రకాలుగా తన సహాయ సహకారాలుఉంటాయని ,ఫోటోగ్రాఫర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శివ లింగం గౌడ్ ఫరూఖ్ నగర్ ఫోటో వీడియో గ్రాఫర్ అధ్యక్షులు ఎంజాల రాజు, ప్రధాన కార్యదర్శి జుట్టు అనిల్ కోశాధికారి బాలా కృష్ణ,ఉపాధ్యక్షులు సిరాజ్ & జగన్, కుటుంబ భరోసా ఇన్చార్జి గా గంగాధర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల్ ఫోటో ఄ వీడియో గ్రాఫర్స్ మరియు ఇతర మండలాల ఫోటోగ్రాఫర్స్ & వీడియో గ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి**
**-తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి**
**-పిడమర్తి రవి ని సన్మానించిన వెంకట్ రాంరెడ్డి ,కౌన్సిలర్ దిలీప్ కుమార్, విద్యార్థి నేత జాంగారి రవి**
**-షాద్ నగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కర పత్రాన్ని స్థానిక ఉద్య మ కారుల తో కలిసి విడుదల చేసిన పిడమర్తి రవి**



షాద్ నగర్ సామాజిక తెలంగాణ జూన్ 10: జూన్ 21న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని స్థానిక ఉద్యమ కారుల ఆధ్వర్యంలో ఈరోజు షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ ముందు ప్రొఫెసర్ జయ శంకర్ గారి విగ్రహం వద్ద విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇటి స్థలం పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో జూన్ 21న ఇందిరాపార్క్ హైదరాబాదులో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ శతాబ్ద కాలంలో అతిపెద్ద ఉద్యమం జరిగింది అంటే అది కేవలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మాత్రమే, అంత పెద్ద ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ ఉద్యమ వీరులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం. అదేవిధంగా ప్రాణాలు కోల్పోయిన అమరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం. తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం ప్రాణాలు తిరిగించి ఉద్యమించిన ఉద్యమకారులందరినీ గౌరవించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తున్నాం. గత దీ=హా ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం దక్కలేదు ఏదో కొంతమందికి చిన్న చిన్న పదవులు ఇచ్చిన ముఖం చాటేశారు తప్ప తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులకు కార్మికులకు తగిన ఫలాలు దక్కలేదు అలాంటి సందర్భంలో ప్రజా ప్రభుత్వం పాలనలోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించాలని కేశవరావు గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి గుర్తింపు చర్యలు చేపట్టడం జరిగింది ఈ చర్యను తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆహ్వానిస్తుంది. అదే సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాదిమంది ఉద్యమకారుల పైన పోలీసు కేసు కాకపోవడం వల్ల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అందరికీ ఉద్యమకారులకు ఇవ్వవలసిన దక్కవలసిన ఫలాలు దక్కకుండా పోతావేమో అనే అపోహములో అందరమూ ఉన్నాము,ఇలాంటి అపోహల ఉన్న సందర్భంలో ఉద్యమకారులు అంత సంఘటితమై వారి హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైనది. తెలంగాణ రాష్ట్ర కోసం వారి వారి స్థాయిలో ఉద్యమం చేసిన వారిని అందరిని గుర్తించి తెలంగాణ ఉద్యమకారులకు దక్కవలసిన ఫలాలను అందించే బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల సంఘంపై ఎంతైనా ఉంది అని అన్నారు

**తెలంగాణ ఉద్యమకారుల ప్రధానమైన డిమాండ్స్**

1) ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి
2) ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలి.
3) ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి.
4) ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి.

ఈ నాలుగు ప్రధానమైన డిమాండ్తో అప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారథి విద్యార్థి జేఏసీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో అనేక మంది మంత్రులకు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మీడియా సమావేశాలు నిర్వహించి ఈ మూడు డిమాండ్లను చెప్పడం జరిగింది కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు రావలసిన ఈ న్యాయమైన వాట గురించి తమ గొంతులు వినిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ ఉద్యమకారుల సంఘానికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తున్న రాష్ట్ర పురావస్తు, సంస్కృతిక, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు జూపల్లి కృష్ణారావు గారిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరుగుతుంది జూన్ 21 2026 నాడు ఇందిరా పార్క్ లో వేలాదిమంది తెలంగాణ ఉద్యమకారులతో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు,

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు ఇవ్వాలని అదేవిధంగా సంక్షేమ పథకాలను అందించాలని ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీటీసీ సభ్యుడు తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మాంగులాల్ నాయక్, విద్యార్థి నేత జాంగారి రవి, ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మేకల వెంకటేష్, రవి కుమార్ గౌడ్,బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెళ్ళి సురేష్, రహీమ్,నేతలు కుడుముల మల్లేష్, ప్రసాద్, సింధం విటలయ్య,శేఖర్ గౌడ్, సింగపాగ శివ, సమెల్,రామకృష్ణ, చింటు తదితరులు పాల్గొన్నారు

# రెపరెపలాడిన ఎన్సిపి వాడవాడలా జెండా

**-ఎన్సీపీ పార్టీ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ**




సామాజిక తెలంగాణ జూన్ 10 ఎన్సీపీ పార్టీ 28వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు (ఎన్వైసీ), ఆంధ్రప్రదేశ్ ఄ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జి డా. మద్దిశెట్టి సామేలు ఆదేశాల మేరకు పలు జిల్లాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి తెలంగాణ రాష్ట్రంలో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం మరియు జనగామ జిల్లాల్లో ఎన్వైసీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు విజయవంతగా జరిగాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్, ప్రకాశం, ఏలూరు, కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎన్సీపీ పార్టీ - ఎన్డీఏ మహాకూటమి (ఎన్వైసీ)
ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మీడియా విభాగం

## జస్టిస్ ప్రొఫెషనల్ డిజిటల్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ మాజీ కార్పొరేటర్ దొడ్ల




కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

శంషిగూడ డివిజన్ పరిధిలోని షంషీగూడ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన జస్టిన్ ప్రొఫెషనల్ డిజిటల్ ఫోటో స్టూడియో ను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మల్లేశం తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన శేర్లింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో యాజమాన్యం భారత్, రామగోపాల్, డి ఆర్ కె నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ స్థలశీ కబ్జా ని పరిశీలించి అధికారుల ను హెచ్చరించిన ఎమ్మెల్యే మాధవరం



సామాజిక తెలంగాణ.

కె పి హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప ఎవెన్యూ పార్క్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేస్తున్న విషయం స్థానిక కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పరిశీలించారు. స్థానికులతో కలిసి పార్క్ స్థలాన్ని పరిశీలిస్తున్న క్రమంలో అక్కడ ఉన్న కొందరు కబ్జా దారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జి హెచ్ ఎం సి ఆధ్వర్యంలో పార్క్ చుట్టూ గతంలోనే నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేసి ఏకంగా కంటెయినర్ వేసి దర్జాగా కబ్జాకు పాల్పడినా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ పార్కులను కూడా కబ్జా చేస్తున్న అధికారులు కళ్లు మూసుకోవడం దారుణమని మండిపడ్డారు. కోట్లాది రూపాయల విలువైన భూములను పట్టపగలు కబ్జా చేస్తున్న అధికారులకు చీమ కుట్టినట్లుగా కూడా లేదని, శిల్ప లే అవుట్ లోని పార్కు స్థలాన్ని పరిరక్షించేందుకు చాలా కాలం కిందటనే స్త్రప్తఎషె అధ్వర్యంలో ప్రహరీ గోడలను నిర్మించారని తెలిపారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా కబ్జా దారుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, కృష్ణా రెడ్డి, రాజేష్, సాయి శ్రీనివాస్, భారతి, కన్నలతా, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**-మున్సిపాలిటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి**





భువనగిరి,జూన్ 10 సామాజిక తెలంగాణ

భువనగిరి పట్టణ మున్సిపా లిటీ పరిధిలోని 29"వ వార్డు లో ప్రజాపాలన పట్టణ ప్రణాళిక వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న కమిషనర్,నేడు పట్టణ ప్రణాళిక చివరి రోజు అయినందున రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఇట్టి ముగింపు సభలలో పట్టణ ప్రజలకు సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్,2026, జల్ సంచయ్ జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు,గుంతల నిర్మాణం చేపట్టుట,మురికి కాలువల శుభ్రం చేయుట మరియు పూడిక,తీయు పనులు వర్షాకాల సంసిద్ధత పై కార్యా చరణ,ప్రణాళిక మంచి నీటి సరఫరా మరియు నిర్వహణ, నీరు నిలువ ప్రాంతాల నివారణ,మరియు పారి శుద్ధ్యం,రోడ్ల నిర్వహణ మరియు వీది దీపాలు, మొక్కలు మరియు పర్యావరణ సంరక్షణ కార్యక్రమములు మరియు ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించుటకు గాను వార్డు సభలలో చర్చించడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ కూడా ఇట్టి విషయాలలో అవగాహన పెంచుకొని ఇట్టి పనులను వార్డులలో చేపట్టాలని సూచించారు. అలాగే వైస్ చైర్మన్,మాట్లాడుతూ వార్డు లో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదర్శ వార్డు గా తీర్చి దిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,వార్డు అధికా రులు,మహిళా సంఘాల వారు,వార్డు ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కష్టాన్ని గుర్తించని నాయకులు

**-ఎక్కడ మీటింగ్లు పెట్టిన జర్నలిస్టుకు సమాచారం ఇవ్వరు**
**.-వాట్సాప్ లో మెసేజ్ పెట్టు. వార్తలు కొట్టు**
**-ఉచిత పబ్లిసిటీ ఎవరికి కోసం చేయాలి. ఎందుకు చేయాలి**



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి.

ప్రజలకు సమాచారం అందించే వారధిగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నేతల ప్రసంగాలను ఓర్పుతో, తమ అనుభవం , మేధస్సుతో ప్రజలకు చేరవేస్తూ సమాజానికి కీలక సేవ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం పలు రాజకీయ పార్టీల నేతలు మీడియా ద్వారా ఉచిత ప్రచారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల నాయకులు తరచూ ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ తమ అభిప్రాయాలను ప్రజలకు చేర్చేందుకు మీడియాపైనే ఆధారపడుతున్నారు. విలేకరులను పిలిస్తే ఎక్కడ ఖర్చవుతుందన్న ఉద్దేశంతో వాట్సాప్ లలో మెసేజ్లు పెట్టి వార్తలు రాయాలని నాయకులు అడుక్కుంటున్నారు. నాయకుల వ్యక్తిగత ఫోజుల ఫోటోలను పెట్టి చిన్న చిన్న పత్రికల వారితో వార్తలు రాయించుకుంటూ మేమే హీరోలమంటూ ఫోజులు కొడుతున్నారు. ప్రభుత్వాలు మారిన నాయకుల తీరు మారడం లేదు..టీవీ రిపోర్టర్లు, దినపత్రికల విలేకరులు తమదైన శైలిలో నేతల ప్రసంగాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి వారికి గుర్తింపు తీసుకువస్తున్నారు. అయినప్పటికీ ప్రకటనల విషయంలో మాత్రం రాజకీయ నాయకులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారనే ఆవేదన మీడియా వర్గాల్లో వ్యక్తమవుతోంది. పత్రికలు, మీడియా సంస్థలు ప్రకటనల ద్వారా ఆదాయం సమకూర్చుకోవాల్సిన పరిస్థితుల్లో యాడ్స్ సేకరణ లక్ష్యాలు నిర్దేశిస్తున్నా, అధికార పార్టీ అయినా ప్రతిపక్ష పార్టీ అయినా ప్రకటనలు ఇవ్వడంలో ఆసక్తి చూపడం లేదని పలువురు జర్నలిస్టులు వాపోతున్నారు. మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకు రాష్ట్ర స్థాయి నాయకులు కూడా ఉచిత ప్రచారంపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని చెబుతున్నారు. ఇక ప్రెస్‌మీట్లు నిర్వహించే సందర్భాల్లో కనీస సౌకర్యాలైన మంచినీరు వంటి ఏర్పాట్లు కూడా లేకపోవడం పట్ల విలేకరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భారీ హామీలు ఇచ్చే నాయకులు మీడియా ప్రతినిధుల పట్ల మాత్రం తగిన గౌరవం, సహకారం చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వేలల్లో, లక్షల్లో ఖర్చు చేసి ప్రచార పోస్టర్లు ఏర్పాటు చేసే నాయకులు, మీడియా ప్రకటనల విషయంలో మాత్రం మాయమాటలతో తప్పించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రజలకు తమ స్వరాన్ని చేర్చిన జర్నలిస్టుల సేవలను గుర్తించి, మీడియా పట్ల మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. "జర్నలిస్టుల సేవలను గౌరవించడం అంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లే" అనే అభిప్రాయం పలువురి నుంచి వ్యక్తమవుతోంది.

# పర్యావరణ రక్షణకు అందరూ కృషి చేయాలి

**-ముదిగుంట లో టీజీఎఫ్‌డీసీ అవగాహన సదస్సు.. వన మహోత్సవంలో పోలీసులు.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10, (సామాజిక తెలంగాణ):

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 1 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న పర్యావరణ ఉత్సవాల్లో భాగంగా బుధవారం జైపూర్ మండలం ముదికుంట గ్రామ శివారులోని నీలగిరి ప్లాంటేషన్ సమీపంలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. అడవులు మనుషులతో పాటు సమస్త జీవరాశులకు ప్రాణాధారమని, చెట్లను నరకకుండా సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి ఆవరణలో వీలైనన్ని మొక్కలు పెంచుకోవాలని, భూగర్భ జలాలు పెంచుకోవడానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. మితిమీరిన ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయని, ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని కోరారు. అడవి జంతువులను వేటాడటం చట్టరీత్యా నేరమని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని హెచ్చరించారు. వన మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న పోలీసులు. అవగాహన సదస్సు అనంతరం అటవీ



ప్రాంతంలో నిర్వహించిన వన మహోత్సవంలో జైపూర్ సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్ పోలీసు సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. డివిజనల్ మేనేజర్ గణేష్, ముదికుంట సర్పంచ్ ఆకుల రవికుమార్, మంచిర్యాల, కాగజ్‌నగర్, బెల్లంపల్లి రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్లు గోగు సురేష్‌కుమార్, లక్ష్మణ్, జలపతి తదితరులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ మాట్లాడుతూ, అడవుల రక్షణకు ప్రజలు చిత్తశుద్ధితో సహకరించాలన్నారు. యువత గంజాయికి బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, వారిలో పర్యావరణం పట్ల మమకారం పెంచితే సమాజంలో సానుకూల మార్పు వస్తుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ పర్యావరణ అవగాహన కార్యక్రమం అనంతరం ముదికుంట అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న సుమారు 130 మంది గ్రామస్తులకు టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉపాధి కూలీలు తమకు కేటాయించిన కందకాలను శాస్త్రీయ పద్ధతిలో తవ్వితే నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ గణేష్, జైపూర్ సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్, ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్, ప్లాంటేషన్ మేనేజర్లు గోగు సురేష్‌కుమార్, లక్ష్మణ్, జలపతి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, ఉప సర్పంచ్ పత్తి పెద్దిరాజు-సంధ్యారాణి, వార్డు సభ్యులు మనోహర్, రాజశేఖర్, విజయ్, తిమోతి-భాగ్యలక్ష్మి, రవికిరణ్, టీజీఎఫ్‌డీసీ సూపర్‌వైజర్లు, ప్లాంటేషన్ వాచర్లు పాల్గొన్నారు .

# మౌలిక సదుపాయాల గ్రామ అభివృద్దే లక్ష్యం

**-ముచ్చింతల సర్పంచ్ కత్తుల సుభాష్,**

శంషాబాద్ సామాజిక తెలంగాణ:

శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలో సర్పంచ్ కత్తుల సుభాష్ ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామంలో వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు, చెత్త బండ్ల నిర్వహణ, మంచినీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పెన్షన్ల మంజూరు వంటి ప్రజా సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. గ్రామానికి సంబంధించిన ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.




పారిశుధ్యం, పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని, భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండు, వార్డు సభ్యులు రమాదేవి, రజిని ,శివకుమార్, పట్టాభి, కృష్ణ యాదయ్య, రామరాజు, సరిత, అలివేలు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మాయి పల్లి గ్రామంలో స్వచ్ఛ గ్రామం - సురక్షిత జలవాయు కార్యక్రమం

**- మండల తహసిల్దార్ శ్రీనివాస్**
**- గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్**
**- గ్రామ ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి**







వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “స్వచ్ఛ గ్రామం -- సురక్షిత జలవాయు” కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయితీ సెక్రటరీ జైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి, ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావం, ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సురక్షితమైన జలవాయు పరిస్థితులను కల్పించవచ్చని వివరించారు. గ్రామసభలో స్వచ్ఛత చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, ప్రతి ఇంటి వద్ద చెత్త వర్గీకరణ చేపట్టడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వర్షపు నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. అలాగే గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించి, స్థిరమైన అభివృద్ధికి బాటలు వేయడం లక్ష్యమని అధికారులు తెలిపారు. గ్రామస్తులు కూడా కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని గ్రామసభలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాస్, కానిస్టేబుల రవి కుమార్ , కరుణాకర్, రాంబాబు, గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, మరియు గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి, వార్డు మెంబర్లు మహేశ్వరమ్మ సత్యారెడ్డి, పల్లవి కవీందర్ గౌడ్, దర్గయ్య, అల్లేన్న, అగ్రికల్చర్ మేడం, ఆర్టికల్చర్ మేడం, కరెంటు లైన్ మెన్ వెంకటస్వామి, గ్రామ ఏఎన్ఎం, గ్రామ ఆశా వర్కర్ మన్నెమ్మ, అంగన్వాడి టీచర్ సుధారాణి, అంగన్వాడి ఆయా దర్గమ్మ, గ్రామ సీనియర్ నాయకులు వెంకటేష్ నాయుడు, శ్యామ్ సుందర్ నాయుడు, అనంత నరేష్ గౌడ్, కల్లు రామన్ గౌడు, రాకేష్ గౌడు, మోహన్ గౌడ్, జనార్దన్ గౌడ్, సుకుమార్, బిట్టు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పాలమాకుల గ్రామం లో డ్వాక్రా సంఘాల్లో 1.56 కోట్లు

**- కాజేసిన బుక్ కీపర్**
**-బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సహకారం**
**- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ కోటేశ్వర్**
**-అప్పులు జప్తు చేస్తాం - ఏపిఎం కొండయ్య**



శంషాబాద్- సామాజిక తెలంగాణ
డ్వాక్రా సంఘాల లో ఒక బుక్ కీపర్ భారీ అవినీతికి పాల్పడడంలో బాధ్యత ఎవరిది అనేది శంషాబాద్ మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిన్న జాతీయ రహదారిపై జరిగిన ధర్నాతో బుధవారం అధికారులు పాలమాకుల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తో పాటు మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొని అవినీతి విషయాన్ని గుర్తించకపోవడం వల్లనే భారీ ఎత్తున అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరిగినప్పుడు గ్రామ సర్పంచ్ పలుమార్లు డ్వాక్రా సంఘాల సభ్యులతో అధికారులతో చర్చలు జరిపినప్పటికీ ఆయన ఎటువైపు నిలబడ్డారని విషయం అంతుచిక్కడం లేదు. ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయిన బుక్ కీపర్ ను కాపాడుతూనే మరోవైపు డ్వాక్రా సంఘాల సభ్యులను సైతం సముదాయించే ప్రయత్నం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి . బుక్ కీపర్ గా ఉన్న రోళ్ళ మమతకు బ్యాంకు దూరంగా ఉన్న కారణంగా వివిధ గ్రూపులకు చెందిన నెలవారి రుణాలను జమ చేసి ఇచ్చేవారు. ఈ డబ్బులతో పాటు ఆమె అప్పుగా తీసుకున్న డబ్బులు రికార్డులలో రాయడం తప్ప బ్యాంకులో జమ చేయలేదు. ఎస్పీఏ కు దొరకకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏ లోను కట్టాలో తెలుసుకొని వేరే గ్రూపులకు సంబంధించిన డబ్బులను జమ చేస్తూ వచ్చింది. ఇందుకోసం బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ ఆమెకు సహకారం అందించేవాడని అధికారులు గుర్తించారు. ఏపీఎం సీసీలకు అంతుచిక్కకుండా ఆమె ఏకంగా రూ. 1,56,49,213/- కాజేసింది. గత నెల రోజుల నుంచి కొత్త రుణాల కోసం డ్వాక్రా గ్రూపుల సంఘాల సభ్యులు ప్రయత్నాలు చేస్తే అసలు విషయం బయటకు వచ్చింది. ఆమె తీసుకున్న డబ్బులు బ్యాంకులో జమ చేయకుండా సొంతానికి వాడుకొందని వాడుతుందని సుమారు రెండు కోట్ల అవినీతి జరగచ్చని భావించారు. విషయంలో సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, ఏపీఎం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బ్యాంకులో రికార్డులు పరిశీలిస్తే ఆమె అవినీతికి పాల్పడిన విషయం బయటకు వచ్చింది.

**అధికారులపై సర్పంచ్ ఆగ్రహం** .

బుక్ కీపర్ కోటి 56 లక్షల రూపాయల అవినీతికి పాల్పడితే మీరేం చేస్తున్నారనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏపిఎంతోపాటు పలువురు అధికారులపై సర్పంచ్ కోటేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే అవినీతి జరిగిందని ఆరోపణలు చేశారు .

**సర్పంచ్ ఎటువైపు** .


గ్రామ సర్పంచ్ కటుకూరి కోటేశ్వర్ గౌడ్ బాధిత గ్రూప్ సభ్యుల వైపు నిలబడ్డాడా లేక అవినీతికి పాల్పడిన బుక్ కీపర్ వైపు నిలబడ్డాడా అనేది చర్చ నియాంశంగా మారింది. సర్పంచ్ ,ఆమెది ఒకే సామాజిక వర్గం కావడం తో ఆయన ఎటువైపు నిలబడ్డారనేది అంత చిక్కడం లేదు. ఇదే ఇతర సామాజిక వర్గాల మహిళలు అవినీతికి పాల్పడి ఉంటే పరిస్థితి ఇంకోరకంగా ఉండేదని గ్రామంలో చర్చించుకుంటున్నారు. అవినీతిలో గ్రామానికి చెడ్డ పేరు రావద్దంటూ డబ్బులు కాజేసిన వ్యక్తికి పరోక్షంగా అండగా నిలుస్తూ అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేయడం, జరిగే ఘటనను మీడియా గానీ ఇతరులు చిత్రించకుండా అడ్డుకోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

**ఆస్తులు జప్తు చేస్తాం** .

**బి. కొండయ్య, ఏపీఎం మహిళా సమాఖ్య శంషాబాద్**

.అధికారులకు అంతు చిక్కకుండా రోళ్ళ మమత పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పం చ్ తో పాటు పలువురు డ్వాక్రా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బుక్ కీపర్, ఆమె భర్త ఆంజనేయులు హాజరు కాలేదు. పలు అంశాలను ఇదివరకే వారితో చర్చిస్తే అవినీతికి పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారు . సర్పంచ్ తో పాటు పలువురు ఆరోపిస్తున్నట్లు అధికారులు ఎవరూ అవినీతికి పాల్పడలేదు. నిర్లక్ష్యం ప్రదర్శించలేదు. కో ఆపరేటివ్ చట్టం ప్రకారం ఆమె ఆస్తులు జప్తు చేసి అప్పులు కడతాం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన 21 వ వార్డు నాయకులు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్



వనపర్తి/సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 10
వనపర్తి పట్టణం 21 వార్డుకు చెందిన గంధం బ్యాంక్ కురుమయ్య కూతురు గంధం మాధవి వివాహానికి హాజరై నూతన దంపతులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని నూతన వధూవరులు గంధం మాధవి నరేష్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన 21వ వార్డు నాయకులు వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు లక్ష్మీదేవి వెంకటేష్ దంపతులు

## మంచిర్యాల జిల్లా తెలంగాణ రక్షణ సేనలోకి భారీ చేరికలు

**-చెన్నూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం**
**కవిత కండువా కప్పి ఆహ్వానం.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10, సామాజిక తెలంగాణ:
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి రాజశేఖర్ ఆధ్వర్యంలో జైపూర్ మండలం వేలాల, శివ్వారం, పౌనూర్ గ్రామాలకు చెందిన కార్యకర్తలు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో వేలాల కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ బుడే రాణి రాజబాపు, బీఆర్ఎస్ నుంచి మాజీ వార్డు సభ్యుడు జోగిరి రాయమల్లు, విష్ణు భక్తుల రమేష్, బండారి గణేష్, గోదారి నాగరాజు, మాయ మనోహర్ తదితర కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, రాష్ట్ర నాయకురాలు అర్చన సేనాపతి, మంచిర్యాల నియోజకవర్గ ఇంచార్జ్ ఐద ప్రశాంత్, చెన్నూర్ నియోజకవర్గ నాయకులు రాజేష్, రామ్మోహన్ చారి, మహిళా నాయకురాళ్లు సుమ, రమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కష్టపడి కృషి చేస్తామని, పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరిస్తుంది





మందమర్రి జూన్ 10 (సామాజిక తెలంగాణ):
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందని మాజీ పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా 20వ వార్డులో బుధవారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా వార్డు సభలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుండి పలు ఫిర్యాదులను వారి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, ఆర్పీలు శోభ, లక్ష్మి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర ఆంజనేయులు గౌడ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొత్తుకు ఉదయ్, సీనియర్ మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మి, నాయకులు మొగిలి రమేష్, శ్రీనివాస్, శివ, మహేష్, మల్లేష్, రత్నం రవి ,స్థానికులు ,తదితరులు ,పాల్గొన్నారు .

# ప్రజా సమస్యల పరిష్కారమే వార్డు సభలు



మందమర్రి జూన్ 10: (సామాజిక తెలంగాణ) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బుధవారం పట్టణంలోని 19 నుంచి 24 వార్డుల వరకు వార్డు సభలు మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు సభలు నిర్వహించి రహదారులు, డ్రైనేజీలు,వీధిదీపాలు, పెన్షన్లు తదితర సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు వార్డు సభలు దోహదపడతాయని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి కృష్ణప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వసంత్,జూనియర్ అసిస్టెంట్ వినయ్, వార్డు అధికారులు శ్యాముల్, గోపికృష్ణ రఘురాం, శ్యాంబాబు ,శిరీష్, మెప్మా సిబ్బంది, నాయకులు మంగు రమేష్,హాఫీస్, సత్తయ్య ,లింగన్న, కత్తి రమేష్, మాయా తిరుపతి, స్థానికులు, పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 10వ వార్డు సభ కార్యక్రమం



మక్తల్ 10 జూన్ (సామాజిక తెలంగాణ) రాష్ట్ర మంత్రి డా వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 90 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మక్తల్ మున్సిపాలిటీ లోని 10వ వార్డులో వార్డు సభను నిర్వహించడం జరిగింది సభను ఉద్దేశించి మున్సిపల్ కౌన్సిలర్ కర్రేమ్ చెన్నమ్మ నీలప్ప సభను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న దృశ్య పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా చెత్తను నిల్వ ఉంచకుండ ఏరోజుకు ఆరోజు మున్సిపల్ చెత్త వాహనంలోకి చేరవేయలని అనారోగ్యాల బారిన పడకుండా వార్డు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు మున్సిపల్ పరంగా వార్డు ప్రజలకు మంచినీటి డ్రైనేజీ విద్యుత్ ఆధునికరణ వార్డులో సిసి రోడ్డు సమస్యలు ఉన్న మీకు అందుబాటులో ఉంటూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపడతానని తెలిపారు పదవ వార్డు కౌన్సిలర్ గా ఎన్నుకొని మీకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు వార్డు ప్రజలందరికీ కృతభివందనాలు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు 8వ వార్డు కౌన్సిలర్ అనిత కె ఆంజనేయులు గౌడ్ డిజీ నర్సిములు రాజేష్ తరుణ్ అనిల్ వార్డు ఆఫీసర్లు పుష్ప లత కర్రేమ్ రవికుమార్ రామకృష్ణ బంగారు రాము మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూకల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-సర్పంచ్ ఐలమ్మ**




శంషాబాద్ సామాజిక తెలంగాణ: శంషాబాద్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్ల నిర్వహణ వంటి మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామలింగం గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో 40 లక్షల సెక్యూరిటీ బిల్లులపై తక్షణ విచారణకు విద్యార్థి నాయకుల డిమాండ్

కూకట్పల్లి సామాజిక తెలంగాణ. భారీ అనుమానాలు – నెలకు లక్షల లో తేడాపై రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు . 179 మంది సిబ్బంది చూపించి. విధుల్లో 96 మందేనా 11 ఏళ్లుగా కొనసాగుతున్న ఎస్ కె ఎస్ ఎస్ సంస్థ వ్యవహారంపై సమగ్ర విచారణకు డిమాండ్ కూకట్‌పల్లిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (JNTUH)లో గత 11 సంవత్సరాలుగా కొనసాగుతున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ (SKSS) వ్యవహారంపై తీవ్ర ఆర్థిక, పరిపాలనా, సిబ్బంది మరియు భద్రతా సంబంధిత అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పీహెచ్‌డీ స్కాలర్స్ చల్లా రామకృష్ణ రెడ్డిమరియు పితాని సందీప్ గౌడ్ జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది .వినతిపత్రంలో ప్రధానంగా సెక్యూరిటీ సిబ్బంది సంఖ్య, జీతాల చెల్లింపులు, హాజరు రిజిస్టర్లు, మాస్టర్ రోల్, ఓ టిలు, పి ఎఫ్, ఆర్టియర్స వీక్లీ ఆఫ్‌లు, మరియు సిబ్బంది సంక్షేమ అంశాలపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు.యూనివర్సిటీలో అధికారికంగా సుమారు 179 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నట్లు చూపిస్తున్నప్పటికీ, వాస్తవంగా రోజువారీ డ్యూటీల్లో సుమారు 96 మంది మాత్రమే పనిచేస్తున్నారనే అంశాన్ని తక్షణమే భౌతికంగా ధృవీకరించాలని కోరారు. A, B, C షిఫ్ట్‌ల వారీగా, హాస్టల్స్, ప్రధాన గేట్లు, పరీక్షల విభాగం, అకాడమిక్ బ్లాకులు, అడ్మిషన్



విభాగం, ఆర్ అండ్ డి, క్వార్టర్స్ తదితరఆ ప్రాంతాల్లో సిబ్బంది డిప్లాయ్‌మెంట్‌ను పరిశీలిస్తే అధికారిక లెక్కలు మరియు వాస్తవ పరిస్థితుల మధ్య భారీ వ్యత్యాసం ఉందనే అనుమానాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు. 179 మంది అధికారిక సిబ్బంది -- 96 మంది వాస్తవ డ్యూటీ సిబ్బంది = 83 మంది తేడా వస్తోందని, ఒక్కొక్కరికి సుమారు 13,000 జీతం లెక్కన నెలకు దాదాపు 10,79,000 వరకు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయా అనే కోణంలో పూర్తి స్థాయి ఆర్థిక ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి నెలా 36 లక్షలకు పైగా బిల్లులు యూనివర్సిటీ నుండి విడుదల అవుతున్న నేపథ్యంలో ,JNTUH విడుదల చేసిన మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ అయిన జీతాలు PF/ESI/OT చెల్లింపులు వాస్తవంగా విధుల్లో ఉన్న సిబ్బంది" మధ్య పూర్తి పోలిక చేసి ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరారు. 30-40 మంది సిబ్బందితో రెగ్యులర్ ఓ టి లు చేయిస్తున్నారనే ఆరోపణలు సిబ్బందికి వీక్లీ ఆఫ్, అర్రిర్స్ లేబర్ అర్రిర్స్ అందడం లేదనే ఫిర్యాదులు అటెండెన్స్ OT registers, salary records పరిశీలన Sundays, Holidays, second & fourth saturdays సమయంలో అలాగే COVID కాలంలో పూర్తి బిల్లుల పరిశీలన సస్పెండ్ అయిన విద్యార్థులు ప్రతిరోజూ క్యాంపస్‌లో తిరుగుతున్నా సెక్యూరిటీ అడ్డుకోవడం లేదనే అంశం

1.మహిళా సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదులు, సిబ్బందిపై ఒత్తిళ్లపై విచారణ ఈ మొత్తం వ్యవహారంపై 2015 నుండి ఇప్పటి వరకు పూర్తి స్థాయి ఆర్థిక, పరిపాలనా, సిబ్బంది ఆడిట్ నిర్వహించి, అవసరమైతే ప్రస్తుత ఎస్ కె ఎస్ ఎస్ సంస్థను తక్షణమే తొలగించి కొత్త ఏజెన్సీని నియమించాలని రిజిస్ట్రార్‌ను కోరారు. రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర రావు స్పందించి వెంటనే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కి కాల్ చేసి సెక్యూరిటీ రిజిస్టర్ తెప్పించి వాస్తవాలను అడిగి తెలుసుకొని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పి హెచ్ డి స్కాలర్ పితాని సందీప్ గౌడ్ మరియు బీటెక్ విద్యార్థులు. సాయిరాం, మనీష్, రామ్ చరణ్, లగడ్ రామ్, తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా శేరిగూడ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి 10,జూన్ ( సామాజిక తెలంగాణ ). 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శంకర్పల్లి మండలం శేరిగూడ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ సర్పంచి నివేదిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు, పంట మార్పిడి, ఎరువుల వాడకం, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, ఎస్.ఐ.ఆర్ సహా తదితరాల అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి నివేదిత మాట్లాడుతూ.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేరువేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి




వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక విడతలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు. రాబోయే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రజారక్షణ చర్యలపై చర్చించారు. వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం ప్రతి ఒక్కరు ఐదు చెట్లు నాటాలని సూచించారు. గ్రామంలో ప్రతి వార్డులో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు మరియు సూచనలు స్వీకరించారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని సర్పంచ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ జహీరాబాద్

సామాజిక తెలంగాణ ప్రతినిధి, జూన్ 10: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే అయినప్పటికీ తన కర్తవ్య నిర్వహణలో ప్రజలకు మేలు చేసినవారే చిరస్మరణీయంగా గుర్తుండి పోతారని జహీరాబాద్ ఇరిగేషన్ కార్యానిర్వాహక ఇంజనీర్ సి విజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. జహీరాబాద్ ఇరిగేషన్ డివిజన్ లో గత నాలుగు సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలందించి బదిలీ పై వెళుతున్న రాయికోడ్ ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ రాజ్యలక్ష్మి, సహాయ ఇంజనీర్ రవీందర్ ల వీడ్కోలు సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాయికోడ్ సబ్ డివిజన్ ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ తో పాటుగా టెక్నికల్ డి ఇ ఇ గా మేధోవంత మైన పనులను నిర్వహించి రాజ్యలక్ష్మి జహీరాబాద్ డివిజన్ రూపు రేఖలను ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్లారని శ్లాఘించారు. ప్రధానంగా రాయికోడ్ మండలం బొగ్గులంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో రాజ్యలక్ష్మి పోషించిన పాత్ర అమోఘమని కితాబిచ్చారు. ఈ సందర్భంగా డి ఇ ఇ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తన ఉద్యోగ





నిర్వహణలో సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. జహీరాబాద్ డివిజన్ లో ప్రతీ ఉద్యోగి పరిణతి చెందిన వారే ఉన్నారని చెబుతూ వారి అనుభవం తనకెంతో నేర్పించిందన్నారు. కొత్త వారికి స్వాగతం పలుకుతూ పాత వారికి వీడ్కోలు పలకడం మంచి పరిణామమని రాయికోడ్ డి ఇ ఇ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ డి ఇ ఇ జ్యోత్స్న, జహీరాబాద్, న్యాలకల్, ఝరాసంగం, మొగుడంపల్లి డి ఇ ఇ లు శుక్లజ కళ్యాణం, జనార్దన్ రావు, భార్గవి, సుజాత, ఏ ఇ ఇ లు స్టాలిన్, పాండు, శ్రీనివాస్, జానకిరామ్, తేజశ్రీ, సాయి కృష్ణ, శ్రీలత, లావణ్య, దీపిక, వెంకన్న, రవి, అలేఖ్య, అయూబ్, కార్తికేయ, సూపరింటెండెంట్ వెంకట్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ లు రఘు, జహీర్, నవాజ్, ప్రసాద్, సిబ్బంది అనిరుధ్, గంగాధర్, ఉమా సింధూరి, తులసి, సుధా, గిరి, శంకర్, లస్కర్లు చోటు, పాండు, రాజు, సాయి, పూలమ్మ, యాస్మిన్, షబానా బేగం, సుశీల, సుధాకర్, ఆరిఫ్, అంజన్న, వెంకటి, పాపన్న, ఆఫీస్ సబార్డినేట్ లు ప్రవీణ్, మోహన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com